


WWW.KALAMNIGHA.COM

కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : గురువారం, 1 ఆగస్ట్ 2024

సంపుటి: 14, సంచిక: 118, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam







# కేటీఆర్ వంద పర్సెంట్ ఆర్టిఫీషియల్

కాంపౌండ్ ముందున్న అడ్డాను ఎత్తివేయాలిసున్నా పర్సెంట్ ఇంటిలిజెన్స్,

బతుకమ్మ చీరల పేరుతో సూరత్ చీరల్లో కమిషన్

నిఖత్ జరీన్‌కు ఉద్యోగం అంటూ మోసం చేశారు

స్కిల్ వర్సిటీ..స్పోర్ట్స్ వర్సిటీల ఏర్పాటు

యువతను తీర్చిదిద్దేలా ప్రణాళికలు

ముచ్చర్లను మరో నగరంగా అభివృద్ది

ఫార్మా విలేజీలను తీర్చిదిద్దుతాం

చీల్చి చెండాడుతానంటే బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌తో వచ్చా

అసెంబ్లీలో కెటిఆర్ వ్యాఖ్యలపై రేవంత్ ఘాటు సమాధానం

**హైదరాబాద్ జూలై31(నిఘా న్యూస్):** తెలంగాణ అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై వాడీ వేడీ చర్చ జరిగింది. అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటలు తారాస్థాయికి చేరుకున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెటైర్లు కురిపించారు. అలాగే రాష్ట్ర బడ్జెట్‌పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ బడ్జె అన్ని వర్గాలను మోసం చేసిందని... అందరినీ వెన్నుపోటు పొడిచిందని.. ఈ ప్రభుత్వాన్ని చీల్చిచెండాడుతా అంటూ కేసీఆర్ హెచ్చరించిన విషయం తెలిసిందే. దీనిపై సిఎం రేవంత్ అసెంబ్లీలో ప్రస్తావించారు. ఎన్నికల్కె పోయాయి, ప్రతిపక్షంగా విరీ పాత్ర పోషించండి. కేసీఆర్ చీల్చి చెండాడుతా అంటే.. బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ వేసుకుని వచ్చా అంటూ సీఎం సెటైర్ విసిరారు. అలాగే... కేటీఆర్‌కు ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్‌లకు పోలిక ఉందని.. కేటీఆర్ వంద పర్సెంట్ ఆర్టిఫీషియల్, సున్నా పర్సెంట్ ఇంటిలిజెన్స్ అంటూ ఎద్దేవా చేశారు. కేటీఆర్‌కు ఓపిక, సహనం ఉండాలని సలహా ఇచ్చారు. కేటీఆర్‌కు అనుకో కుండా పదవి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. సభను తప్పుదోవ పట్టించటానికి కేటీఆర్‌కు ఇచ్చిన సమయాన్ని వినియోగించు కోవడానికి చూస్తున్నా రని మండిపడ్డారు. సూచనల రూపంలో మోసాన్ని ప్రజల మెదళ్లలో కుక్కే ప్రయత్నం కేటీఆర్ చేస్తున్నారని మిగతా2లో..



## సింగరేణి ప్రైవేటీకరణ... ముచ్చటే లేదన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్ ఎంపి అసద్ ప్రశ్నకు కిషన్ రెడ్డి సమాధానం



*న్యూఢిల్లీ జూలై31(నిఘా న్యూస్):* సింగరేణిని ప్రైవేటీకరించే ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి లేదని పార్లమెంట్ వేదికగా కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. పార్లమెంట్ వేదికగా ఇటీవల ఓ ప్రశ్నకు కేంద్రమంత్రి మౌఖికంగా సమాధానం ఇచ్చారు. సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వాటా 51శాతం, కేంద్ర ప్రభుత్వం వాటా 49శాతం ఉందని కేంద్రం సింగరేణిని ఎలా ప్రైవేటీకరిస్తుందని ప్రశ్నించారు. తాజాగా హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మరోసారి సింగరేణి అంశంపై ప్రశ్నించారు. దీనికి కేంద్రమంత్రి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. గనుల కేటాయింపులో పారదర్శకత ఉండేందుకే వేలం పక్రియను చేపడుతున్నా మన్నారు. ఇందులో ప్రభుత్వాలతో పాటుగా

ప్రైవేటు సంస్థలు పాల్గొంటున్నాయని తెలిపారు. సింగరేణిని ప్రైవేటీకరించే ఆలోచనేదీ కేందప్రభుత్వానికి లేదని పార్లమెంటు వేదికగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ.కిషన్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. 24 జూల్కె నాడు పార్లమెంటు వేదికగా ఓ ప్రశ్నకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మౌఖికంగా సమాధానం ఇచ్చారు. సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని పునరుద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం వాటా 51 శాతం, కేందప్రభుత్వం వాటా 49 శాతం ఉండగా కేంద్రం సింగరేణిని ఎలా ప్రైవేటీకరిస్తుందని అన్నారు. ఇదే ప్రశ్నను బుధవారం హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అడగగా కేంద్రమంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. గనుల కేటాయింపులో పారదర్శకత ఉండేందుకే వేలం పక్రియను చేపడుతున్నామని, ఇందులో ప్రభుత్వాలతో పాటుగా ప్రైవేటు సంస్థలు కూడా పాల్గొంటాయని చెప్పారు. కేంద్ర బ్జడెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాధాన్యత ఇచ్చి వివిధ రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.9,151 కోట్లు కేటాయించినందుకు ప్రధాని మోదీకి మచిలీపట్నం ఎంపీ బాలశౌరి ధన్యవాదాలు తెలిపారు. నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి కేంద్రం నుంచి నిధులు రావాలని, రాష్ట్ర రాజధాని అమరావతికి రైల్వే అభివృద్ధి పనుల నిమిత్తం మరిన్ని నిధులు కావాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మచిలీపట్నం %-% నర్సాపురం రైల్వే ల్కెన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, ముఖ్యంగా మచిలీపట్నం %-% రేపల్లె రైల్వే ల్కెన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ ల్కెన్‌ను నిర్మిస్తే దివిసీమ ప్రజానీకానికి ఉపయోగకరంగా ఉంటుందని అభిలాష వ్యక్తం చేశారు. గుడివాడ నియోజకవర్గం వడ్లమన్నాడు రైల్వే స్టేషన్‌లో కొన్ని రైళ్లకు స్టాప్‌లు ఇవ్వాలని ఎంపీ బాలశౌరి కోరారు. గతేడాది అక్టోబర్‌లో నిలిచిపోయిన మచిలీపట్నం నుంచి తిరుపతి వయా ధర్మవరం రైలు సర్వీసును భక్తుల కోరిక మేరకు పునరుద్దరించాలని ఎంపీ బాలశౌరి అభ్యర్థించారు.

## కాంగ్రెస్ ఒక్క ఉద్యోగం ఇచ్చినా...

# రాజకీయ సన్యాసం

అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌కు సవాల్ విసిరిన కేటీఆర్

మూసి కోసం 16వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశాం

కానీ ఇప్పుడు లక్షన్నర కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వార్తలు

ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం

కేటీఆర్ రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయొద్దు

ద్రవ్యవినిమయ బిల్లుపై పక్కదారి పట్టిన చర్చ

కెటిఆర్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన సిఎం రేవంత్, మంత్రులు

**ఫార్మాసిటీ భూములను వెనక్కి ఇచ్చేస్తానన్న హామీ ఏమైంది**



**హైదరాబాద్, జూలై31(నిఘా న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఏడో రోజూ బుధవారం వాడీవేడీగా సాగాయి. పరస్పర విమర్శలు ఆరోపణలు,దూషణలతో అసలు సమస్య లు పక్కకు పోయాయి. బుధవారం ద్రవ్య వినిమయ బిల్లును డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టగా దానిపై సమగ్రంగా సాగాల్సిన చర్చ పరస్పర విమర్శలకు దారితీసింది. అసలు చర్చ కాస్త పక్కదారి పట్టింది. కాసేపు మంత్రులు వర్సెస్ కేటీఆర్‌గా పరిస్థితులు నడవగా మరికొద్దిసేపు సీఎం రేవంత్ రెడ్డి-కేటీఆర్‌ల మధ్య పెద్ద మాటల యుద్ధం నడిచింది. ఈ క్రమంలో ఒకింత ఆగ్రహానికి లోన్కెన ముఖ్యమంత్రి కేటీఆర్ రెచ్చగొట్టే ప్రయత్నం మిగతా2లో..

## ఎపిలో భారీగా డిఎస్పీల బదిలీలు




వైకాపాతో కొమ్ముకాసిన వారికి నిరాశ

**అమరావతి, జూలై31(నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏకంగా 96 మంది డీఎస్పీలను బదిలీ చేసింది. ఈ మేరకు డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా గత ఐదేళ్లపాటు అరాచకానికి పాల్పడ్డ వైసీపీతో అంటకాగిన పలువురు డీఎస్పీలకు ప్రభుత్వం పోస్టింగ్‌లు ఇవ్వలేదు. వారందరినీ డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని డీజీపీ ఆదేశించారు. కాగా ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలనపై దృష్టిసారించింది. అందులో భాగంగా అధికారుల స్థానచలనంపై దృష్టిసారించింది. అన్ని శాఖల్లో బదిలీలు చేపడుతున్న మిగతా2లో..

### ఆగస్టు చివరలో... హైదరాబాద్‌కు

## భారీ వర్షం ముప్పు

ఐఎండీ అధికారుల హెచ్చరిక



**హైదరాబాద్ జూలై31(నిఘా న్యూస్):** భాగ్యనగరానికి వరదల ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు. జుల్కెలో భారీ వర్షాలతో అల్లాడిన హైదరాబాద్ వాసులకు మరో గండం పొంచి ఉందని హెచ్చరిస్తున్నారు. ఆగస్టు నెలలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ అధికారులు బుధవారం తెలిపారు. ముఖ్యంగా ఆగస్టు చివరిలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వారు మిగతా2లో..


### ఇంటింటికి ఉద్యోగం పేరుతో...

## పదేళ్లుగా బిఆర్ఎస్ మోసం

ఉద్యోగాలపై కెటిఆర్ విమర్శలను తిప్పికొట్టిన మంత్రి సీతక్క

**హైదరాబాద్ జూలై31(నిఘా న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఏడో రోజూ వాడీ వేడీగానే ప్రారంభమయ్యాయి. ద్రవ్య వినిమయ బిల్లుకుపై సభలో చర్చ సందర్భంగా కేటీఆర్ వర్సెస్ మంత్రుల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. కేటీఆర్ చేసిన వ్యాఖ్యాలపై మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇచ్చిన హామీలు ఒక్కొకటి నెరవేరుస్తున్నామని.. ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మేము చేయకపోతే ప్రజలు బుద్ధి చెబుతారని, ప్రతిపక్ష నేతలు కొంచం ఓపికగా ఉండండాలని ఆమె సూచించారు. పదేళ్లలో మీరు చేయలేదనే మమ్ములను ఎన్నుకున్నారని, పదినెలలకూడా కాకుండానే విమర్వలు చేస్తే ఎలా అని సీతక్క నిలదీశారు. ఇంటింటికీ ఉద్యోగం పేరుతో పదేళ్లపాటు బీఆర్ఎస్ మిగతా2లో..





## ఉచిత ఇసుక విధానానికి కట్టుబడి ఉన్నాం

నేరుగా ఇసుకు తరలించేలా చర్యలు

ప్రజలపై భారం పడకుండా చూడండి

అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు


**అమరావతి, జూలై31(నిఘా న్యూస్):** ఉచిత ఇసుక విధానానికి కట్టుబడి ఉన్నామని, వినియోగదారులకు భారం కాకుండా చూడాలని అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారు. రీచ్ నుంచి నేరుగా అవసరం ఉన్నవారికి ఇసుక తీసుకు వెళ్లగలిగితే భారం ఉండబోదని సీఎం వ్యాఖ్యానించారు. మైనింగ్ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సవిరీక్ష నిర్వహించారు. ఐదేళ్లలో మైనింగ్ శాఖ కార్యకలాపాలు, ఆదాయ వ్యవహారాలపై సవిరీక్షించారు. మైనింగ్ శాఖ ఆదాయం 2014-19 మధ్య 24 శాతం వృద్ధి సాధిస్తే.. 2019-24 మధ్య 7 శాతం మాత్రమే ఉందని అధికారులు నిర్ధారించారు. ఐదేళ్లలో ఇసుక తవ్వకాల్లో ప్రైవేటు ఏజెన్సీతో ఒప్పందాలు, తద్వారా జరిగిన అక్రమాలు, ప్రభుత్వానికి జరిగిన నష్టంపై సవిరీక్షలో ప్రధానంగా చర్చ మిగతా2లో..

## ఎపిలో భారీగా డిఎస్పీల బదిలీలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం తాజాగా పోలీసు శాఖలో ఏకంగా 96 మంది డీఎస్పీలను బదిలీ చేసింది.కాగా గత వైసీపీ ప్రభుత్వంతో అంటకాగిన పలువురు డీఎస్పీలపై బదిలీ వేటు పడిరది. తాడిపత్రి, రాజంపేటలో వైసీపీ కోసం పనిచేసిన డీఎస్పీ చైతన్యను బదిలీ చేశారు. డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించిన అధికారుల జాబితాలో ఆయన పేరుంది. తాడిపత్రిలో జేసీ ప్రభాకర రెడ్డి, ఆయన అనుచరులను డీఎస్పీ చైతన్య తీవ్రంగా వేధించిన విషయం తెలిసిందే. రాజంపేటకు బదిలీ అయినా సరే తాడిపత్రికి వచ్చి జేసీ ప్రభాకర్ రెడ్డి అనుచరులపై దాడి చేశారని చైతన్యపై అభియోగాలు ఉన్నాయి. రాజంపేటలో కూడా వైసీపీ కోసం డీఎస్పీ చైతన్య పని చేశారని, తుళ్లూరు డీఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ బదిలీ అయ్యారు. పోస్టింగ్ ఇవ్వకుండా డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## ఉచిత ఇసుక విధానానికి కట్టుబడి ఉన్నాం



(మొదటిపేజీ తరువాయి)

జరిగింది. ఇసుక తవ్వకాల్లో ప్రైవేటు ఏజెన్సీలు ప్రభుత్వానికి రూ.1,025 కోట్లు చెల్లించలేదని అధికారులు తేల్చారు. దీనిపై కేసులు నమోదు చేశామని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. మైనింగ్ శాఖలో అస్తవ్యస్త విధానాల వల్ల తలెత్తిన సమస్యలపై సీఎం అధికారుల నుంచి వివరాలు తీసుకున్నారు. ఉచిత ఇసుక విధానం అమలు, వివిధ ప్రాంతాల్లో ఇసుక లభ్యత, ధరలపై సవిరీక్ష నిర్వహించారు. రవాణా ఖర్చుల కారణంగా కొన్ని చోట్ల అనుకున్నంత తక్కువ మొత్తానికి ఇసుక దొరకని అంశంపైనా చర్చ జరిగింది. తవ్వకం, రవాణా ఖర్చులు భారం కాకుండా కొత్తగా ఏయే విధానాలు అవలంబించే అవకాశం ఉందన్న అంశంపై కూడా సవిరీక్షలో చర్చించారు.

## కవిత తదితరుల కస్టడీ 13 వరకు పొడిగింపు




**న్యూఢిల్లీ, జూలై31(నిఘా న్యూస్):** ఎక్సైజ్ కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా జుడిషియల్ కస్టడీని ఆగస్టు 13 వరకు ఢిల్లీ కోర్టు పొడిగించింది. బిఆర్ఎస్ ఎంఎల్‌సి కె కవిత కస్టడీని కూడా ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా ఆగస్టు 13 వరకు పొడిగిస్తూ బుధవారం ఆదేశాలు జారీచేశారు. ఇదే కుంభకోణానికి సంబంధించి సిబిఐ నమోదు చేసిన అవినీతి కేసులో సిసోడియా, కవితల జుడిషియల్ కస్టడీని ఆగస్టు 9 వరకు కోర్టు పొడిగించింది. ఇదివరకు విధించిన జుడిషియల్ కస్టడీ గడువు ముగియడంతో నిందితులను బుధవారం కోర్టులో హాజరుపరిచారు.

## పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

### మడకశిరలో పంపిణీ చేయనున్న బాబు

**అమరావతి,జూలై31(నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా రెండో నెల సామాజిక పెన్షన్లను ఒకటో తేదీన ఉదయమే పంపిణీ చేయనున్నారు. ఉదయం 6 గంటల నుంచి పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పెంచిన పెన్షన్ మొత్తాల పంపిణీలో ప్రజాప్రతినిధులు, మంత్రులు పాల్గనాలని ఇప్పటికే సీఎం చంద్రబాబు సూచించారు. ఈ మేరకు అన్ని చోట్లా ప్రజాప్రతినిధులు భాగమయ్యేందుకు సన్నాహాలు చేసుకున్నారు. సీఎం చంద్రబాబు మడకశిర మండలం గుండుమలలో లబ్దిదారులకు ఇంటి దగ్గరే పింఛన్లు అందజేయనున్నారు. మల్బరీ నాట్లు, పట్టు పురుగుల షెడ్లను కూడా పరిశీలిస్తారు. కరియమ్మదేవి ఆలయాన్ని సందర్శించి, గ్రామస్థులతో సీఎం మాట్లాడనున్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కోసం ప్రభుత్వం రూ.2,737.41 కోట్లను ఇప్పటికే బ్యాంకుల నుంచి విడుదల చేసి.. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల వేల్ఫేర్ ఆఫీసర్లకు చేర్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 64. 82 లక్షల మందికి గురువారం ఉదయం 6 గంటల నుంచే పెన్షన్ల పంపిణీని ప్రారంభించాలని సీఎస్ నీరభ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి 1వ తేదీన 96 శాతం, 2న 100 శాతం పెన్షన్ల పంపిణీని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వఅద్ధులు, వితంతువులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు అందిస్తున్నారు. జూల్కె ఒకటో తేదీన గుంటూరు జిల్లా పెనుమాకలోని ఎస్టీ కాలనీలో నివాసం ఉంటున్న బాణావత్ పాములు నాయక్ కుటుంబానికి చంద్రబాబు పింఛన్ అందజేశారు. పాముల నాయక్‌కు వృద్ధాప్య పింఛన్, ఆయన భార్యకి కూడా రాజధానిలో భూమిలేని వారికి ఇచ్చే పింఛన్, కూతురు సాయికి వింతంతు పింఛన్ అందజేశారు. పింఛన్ పంపిణీ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రామంలోని మసీదు సెంటర్‌లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్‌తోపాటు మూడు నెలల బకాయిలను కూడా అందజేసినట్టు చెప్పారు. ప్రతి కుటుంబం తమ పిల్లలను చదివించుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు చంద్రబాబు. తాను తొలి పింఛన్ ఇచ్చిన కుటుంబానికి ఇల్లు కట్టించి ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంని హావిరీ ఇచ్చారు. చుట్టూ పక్కా భవనాలు ఉంటే ఈ ఒక్క కుటుంబం మాత్రం పూరిగుడిసెలో ఉందని చెప్పారు. తర్వాత వారం రోజుల్లోనే ఇంటి నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యేలా చూశారు. చంద్రబాబు నాలుగు వేల పెన్షన్ ను ఎన్నికల హావిరీగా ఇచ్చారు. వెంటనే అమలు ప్రారంభించారు. గత మూడు నెలల బకాయిలుతో కలిసి ఏడు వేల రూపాయలు గత నెలలో పంపిణీ చేశారు. ఈ నెల నుంచి ఒక్కొక్కరికి నాలుగు వేల పెన్షన్ అందనుంది.

# కాంగ్రెస్ ఒక్క ఉద్యోగం ఇచ్చినా... రాజకీయ సన్యాసం

(మొదటిపేజీ తరువాయి)



చేయకండని హెచ్చరించారు. చర్చను ప్రారంభించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ గతంలో కెసిఆర్ ప్రభుత్వం చేసిన పనులపై ఫోకస్ చేస్తూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేయలేకపోయిందని విమర్శలకు దిగారు. ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయ్యిందని ఆరోపణలు చేశారు. ఫార్మా సిటీ భూములు వెనక్కి ఇస్తామని హావిరీ ఇచ్చారు. చేయండి. మూసీని లండన్ చేస్తాం అంటున్నారు చేయండి. మూసీ సుందరీకరణను స్వాగతిస్తున్నాము. రూ.16వేల కోట్లతో మేము ప్రతిపాదనలు సిద్ధం చేశాం. కానీ ఇప్పుడు లక్షన్నర కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వార్తలు వచ్చాయి. ఎందుకు ప్రతిపాదన పెరిగిందో డీపీఆర్ సబ్మిట్ చేయాలని అసెంబ్లీ వేదికగా కేటీఆర్ డిమాండ్ చేశారు. మాజీ మంత్రి మాట్లాడిన ప్రతి విషయంపైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ గట్టిగా తన వాదనలు వినిపించారు. కేటీఆర్ రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. మోసం అనే ప్రణాళికలు అమలు చేస్తున్నారు. పదేళ్లు ఏలిన విరీరు పది నెలలు నిండని ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారు. బతుకమ్మ చీరల పథకాన్ని ప్రారంభించిన ఏడాది సిరిసిల్లలో నేతన్నలు ఆ చీరలు నేశారా?. విరీ బినావిరీలకు కాంట్రాక్టు ఇచ్చి సూరత్ నుంచి తూకంలో తెచ్చారా. కమిషన్లు కొట్టి పేదలను మోసం చేశారా లేదా. ఎంఎంటీస్‌ను ఎయిర్ పోర్ట్‌లోనికి ఎందుకు అనుమతి ఇవ్వలేదు.దీని వెనుక ఉన్న కుట్ర ఏంటి ముచ్చర్ల భూ సేకరణపై వారే ఊహించుకుంటున్నారు. హుస్సేన్ సాగర్ నీళ్లను కొబ్బరి నీళ్లలా మారుస్తానని విరీలా నేనెప్పుడూ అబద్దాలు చెప్పలేదు' అని రేవంత్ రెడ్డి ప్రశ్నలు సంధించారు. అంతకుముందు కేటీఆర్ వర్సెస్ మంత్రుల మధ్య మాటల యుద్ధం సాగింది. ద్రవ్య వినిమయ బిల్లుపై అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. బడ్జెట్‌లో కోతలు, ఎగవేతలతో మసిబూసి మారేడుకాయ చేశారు. రైతు భరోసాకు బడ్జెట్ ఏదని ప్రశ్నించారు. పెన్షన్ డబుల్ చేసే కేటాయింపులు ఎక్కడని ప్రశ్నించారు. కాంగ్రెస్ తీరు ఎన్నికల ముందు రజినీకాంత్, తర్వాత గజినీకాంత్‌లా ఉందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ పోరాటాల గడ్డ.. మభ్యపెడితే ఊరుకోదని కేటీఆర్ అన్నారు. చార్జిషీట్లు, రికవరీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై వేయాలన్నారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు కేటీఆర్ సవాల్ ఒకటి విసిరారు. %జ% నమ్మారన్నారు. మమ్మల్ని గెలిపించారని.. మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారన్నారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పి ఆ హావిరీని తుంగలో తొక్కారన్నారు. వారికి సామాజిక న్యాయం గురించి మాట్లాడే హక్కు ఉందా? అని శ్రీధర్ బాబు ప్రశ్నించారు. మొదటి బడ్జెట్‌కే ఇంత భయపడితే.. మరో నాలుగు బడ్జెట్‌లు ప్రవేశ పెడితే ఎంత భయపడతారని శ్రీధర్ బాబు ప్రశ్నించారు.

# గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం

### ప్రమాణం చేయించిన చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే





**హైదరాబాద్,జూలై31(నిఘా న్యూస్):** తెలంగాణ నూతన గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ అలోక్ అరాధే.. ఆయనతో ప్రమాణం చేయించారు. రాజ్‌భవన్‌లో జరిగిన గవర్నర్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎస్ శాంతి కుమారి తదితరులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకార అనంతరం సిఎం రేవంత్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. అనంతరం మంత్రులు, పలువురు నేతలు అభినందనలు తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. తరవాత గవర్నర్‌తో సిఎం, మంత్రులు గ్రూప్ ఫోటో దిగారు. ఆ తదుపరి హై టీలో విఐపిలు పాల్గొన్నారు. 1957 ఆగస్టు 15న జన్మించిన జిష్ణుదేవ్ వర్మ.. త్రిపుర రెండో ఉప ముఖ్యమంత్రిగా 2018 నుంచి 2023 వరకు పని చేశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగానూ సేవలందించారు. ఆయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో 1990లో భాజపాలో చేరారు. తెలంగాణ భాజపా నేత ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్‌గా నియమితులు కాగా, ఆ రాష్ట్రానికి చెందిన నాయకుడు తెలంగాణ గవర్నర్‌గా రావడం విశేషం.

## సబితకు ఎలాంటి అగౌరవం జరగలేదు

### ఆమె వల్ల కాంగ్రెస్‌కే అగౌరవం జరిగింది

### సభలో జరిగిన వ్యవహారంపై సబిత తీరు అన్యాయం

### మీడియా పాయింట్ వద్ద కాంగ్రెస్ ఎమ్మెల్యేల విమర్శలు



**హైదరాబాద్,జూలై31(నిఘా న్యూస్):** రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సహా పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యలు విమర్శించారు. సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద బుధవారం మాట్లాడుతూ.. సబిత రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిన సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆదరించి చేరదీసిందని అన్నారు. అలాంటి పార్టీని మోసం చేసి మంత్రి పదవి కోసం బీఆర్ఎస్‌లో చేరారని విమర్శించారు. 'సబితా ఇంద్రారెడ్డి ఏ దిక్కూ లేనప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆదరించింది. ఆమెతో కాంగ్రెస్ పార్టీకి సంబంధమే లేదు. భర్త చనిపోతే సబితకి పిలిచి టికెట్ ఇచ్చి, మంత్రిని చేశారు. దళిత నాయకుడు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సీఎల్పీ నాయకుడు అయితే తట్టుకోలేకే సబిత పార్టీ మారారు. మహిళలను సీఎం రేవంత్ అవమానించారని సబిత అంటున్నారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పించింది. మహిళలను ముఖ్యమంత్రులు, మంత్రులుగా చేసిందే కాంగ్రెస్ పార్టీ. పార్టీ వల్ల ఎదిగి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తున్న సబిత తీరును చూస్తుంటే చప్పట్లు కొడుతూ రన్నింగ్ కామెంటరీ చేసినట్లు ఉంది. రేవంత్ రైతు కుటుంబం నుంచి కష్టపడి ఈ స్థాయికి వచ్చారు. ఆయన చరిత్ర నుంచి అనుభవాలు నేర్చుకుంటూ ఎదిగారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి తెలివి ఉంటే ఈ విషయాలు అర్థమయ్యేవి. ఆయన అసెంబ్లీలో పసలేని ఆరోపణలు చేస్తున్నారు. ప్రధాని మోదీ, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్, ఏపీ మాజీ సీఎం జగన్ లాంటి చాలామంది.. మంత్రులు కాకుండానే ముఖ్యమంత్రులు అయ్యారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడాన్ని బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వల్ల కేటీఆర్ మంత్రికాగలిగారు. రేవంత్ కింది స్థాయి నుంచి కష్టపడి సీఎం పదవి చేపట్టారు' అని సత్యనారాయణ పేర్కొన్నారు. మహిళలకు బీఆర్ఎస్ అన్యాయం చేసిందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విమర్శించారు. సబిత ఇంద్రారెడ్డిని సభలో అగౌరవపరిచామని బీఆర్ఎస్ అబద్దాలు చెబుతోందని అన్నారు. కేసీఆర్ సభకు వస్తే ఆయన్ని ప్రశ్నించాలని అనుకున్నా. ఆ పార్టీలో అప్పుడైనా ఇప్పుడైనా మాట్లాడేది కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, కవిత మాత్రమే. బీఆర్ఎస్‌లో మాట్లాడే స్వేచ్ఛ ఉండదు. సభ అద్భుతంగా జరుగుతుందని మేధావులు అంటున్నారు. బీఆర్ఎస్ నేతలు మాత్రం సభ మర్యాదను గంగలో కలుపుతున్నారు. సభా నాయకుడిని ఏకవచనంతో సంబోధించడం ఏం పద్ధతి?. సబితకి కాంగ్రెస్ ఎంత గౌరవం ఇచ్చిందో అందరికీ తెలుసు. ఆమె కాంగ్రెస్ పార్టీని వదిలిపోయిందనే బాధ తప్పా ఆమెపై అగౌరవం లేదు. ఆమెను అగౌరవపరిచామని బీఆర్ఎస్ అబద్దాలు చెబుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు క్యాబినెట్లో చోటే ఇవ్వలేదు' అని రాజ్ ఠాకూర్ అన్నారు.

# కేటీఆర్ వంద పర్సెంట్ ఆర్టిఫీషియల్

(మొదటిపేజీ తరువాయి)



మండిపడ్డారు. పదేళ్ల విరీ పాలనలో విరీ అనుభవాలు విరీకు ఉన్నాయి.. ప్రజలకు అనుభవాలు ఉన్నాయి. విరీ పాలన అనుభవాలతో ప్రజలు మాకు అధికారం ఇచ్చారు అని అన్నారు. పది నెలలు నిండని ప్రభుత్వంపై వందల ఆరోపణలు చేస్తున్నారన్నారు. బతుకమ్మ చీరలు సిరిసిల్ల చేనేత కార్మికులు తయారు చేశారా? సూరత్ నుంచి తెచ్చారా? అని ప్రశ్నించారు. బతుకమ్మ చీరల పథకంలో అవినీతి జరిగిందన్నారు. నేత కార్మికులకు పని కల్పించామంటూ అబద్దాలు చెప్పారని తెలిపారు. బతుకమ్మ చీరల డబ్బులు బకాయి పెడితే తాము చెల్లించామన్నారు. బతుకమ్మ చీరల కాంట్రాక్ట్ బినావిరీలకు అప్పగించారని సూరత్ నుంచి కిలోల చొప్పున చీరలు తెచ్చి కవిరీషన్ కొట్టేశారని ఆరోపించారు. ఎయిర్ పోర్టుకు ఎంఎంటీఎస్ సౌకర్యం కల్పిస్తామని కేంద్రం చెబితే వద్దని కేసీఆర్, కేటీఆర్ తిరస్కరించారన్నారు. ఎంఎంటీఎస్‌ను విమానాశ్రయం వరకు వేస్తామంటే అనుమతి ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. దీనివెనుక ఆర్థిక కుట్ర ఏంటో అందరికి తెలియాలన్నారు. తామెప్పుడు పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తామని చెప్పలేదని... హుస్సేన్‌సాగర్ నీళ్లను కొబ్బరినీళ్లలాగా మార్చుతామనలేదని అన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యునివర్సిటీ రేపు ప్రారంభిస్తామన్నారు. టూరిజం హబ్ క్రియేట్ చేస్తామంటున్నామని... ప్రపంచస్థాయి వైద్యం హైదరాబాద్ నగరంలో అందుబాటులోకి వచ్చేలా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఏషియన్ గేమ్స్ నిర్వహించిన హైదరాబాద్‌లో అన్ని స్టేడియంలు,ఆట స్థలాలు తాగుబోతులకు అడ్డాలుగా మారుతున్నాయన్నారు. ఒలింపిక్స్‌లో కాంస్యం వస్తేనే వందకోట్ల మంది సంబరపడే పరిస్థితి ఉందన్నారు. నిఖత్ జరీన్‌కు ఉద్యోగం ఇస్తామని చెప్పి గత బీఆర్ఎస్ సర్కార్ ఇవ్వలేదని మండిపడ్డారు. మహమ్మద్ సిరాజ్‌కు గ్రూప్1 ఉద్యోగం ఇస్తున్నామని తెలిపారు. ఫార్మాసిటీ అని వాళ్లన్నారని.. తాము ఫార్మా విలేజ్‌లు అంటున్నామని తెలిపారు. వేలఎకరాల్లో ఫార్మా కంపెనీలు పెడితే ఆ ప్రాంతమంతా కలుషితం అవుతుందని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వ్యవసాయానికి అనుసంధానం చేసే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సికింద్రాబాద్, హైదారాబాద్, సైబరాబాద్‌లతో పాటు నాలుగవ సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముచ్చర్లలో గొప్ప నగరం సృష్టిస్తున్నామని వెల్లడిరచారు. ముచ్చర్లలో నాలుగవ సిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. మన భవిష్యత్ నగరంగా ముచ్చర్ల కాబోతుందన్నారు. మెట్రో సౌకర్యం కూడా కల్పిస్తాం పెట్టుబడులు ఎవరు పెట్టాలన్నా ముచ్చర్లకి రావాలని కోరారు. పది సంవత్సరాల్లో తెచ్చిన ఒక్క పాలసీ ఏమైనా ఉందా? అంటూ ప్రశ్నించారు. అగ్రికల్చర్, ఇండస్ట్రీ, ఐటీ, ఎక్సైజ్ పాలసీలు తీసుకొస్తామని సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# ఇంటింటికి ఉద్యోగం పేరుతో... పదేళ్లుగా బిఆర్ఎస్ మోసం

(మొదటిపేజీ తరువాయి)



మోసం చేసిందని, దీంతో పదేళ్ల పాటు ఓయూకు వెళ్లలేని పరిస్థితి తెచ్చుకున్నారని మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నా, ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేదని మంత్రి ప్రశ్నించారు. వారి ఉద్యోగాల వ్యవహారం కోట శ్రీనివాసరావు కోడి కథలా ఉందన్నారు. అశా వర్కర్లు, అంగన్‌వాడీల తల్లిదండ్రుల పింఛను గత ప్రభుత్వం తొలగించిందని, చిరుద్యోగుల తల్లిదండ్రుల పింఛను తీసేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆమె తీవ్రస్థాయిలో ఆరోపించారు. ధరణి పేరుతో పేదలకు పట్టాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని, ప్రభుత్వ వేధింపులు తట్టుకోలేకే ప్రజలు కాంగ్రెస్ పట్టం కట్టారని అన్నారామె. బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఇళ్లు కూడా ఇవ్వలేదని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నెలలపాటు జీతాలు ఇవ్వలేదని మంత్రి సీతక్క విమర్శించారు. అయితే ఓపికగా ఉండాల్సింది మంత్రులేనని తాము కాదని కేటీఆర్ అన్నారు. వంద రోజులలో ఇచ్చిన హావిరీలు అమలు చేస్తామని ఎవరు చెప్పమన్నారని ప్రశ్నించారు. పోస్టులు పెంచమంటే పోలీసులతో దౌర్జన్యం చేయిస్తున్నారని, సన్నాసులు గ్రూప్ టూ వాయిదా వేయమంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారని, జీవో 46 సవరించి ఉద్యోగులకు న్యాయం చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతు కష్టానికి ఖరీదు కట్టడమే తప్పని.. రైతు భరోసా రూ. 15వేలు ఇస్తామన్నారని బడ్జెట్లో ఎందుకు పెట్టలేదని నిలదీశారు. ఓట్లు లేవు కాబట్టి రైతు భరోసా ఇస్తారా, ఎత్త గొడతారా రైతు డిక్లరేషన్‌లో చెప్పిన మాట నిలుపుకోవాలన్నారు. ఏకకాలంలో రుణమాఫీ చేస్తే రెండుసార్లు ప్రకటనలు ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటి వరకు కేవలం రూ. 12వేలు మాత్రమే రుణ మాఫీకి ఖర్చు చేశారని కేటీఆర్ అన్నారు.

## యూపిపిఎస్సీ ఛైర్‌పర్సన్‌గా ప్రీతి సూదాన్

### నేడు బాధ్యతలు స్వీకరించనున్నట్లు వెల్లడి



**న్యూఢిల్లీ, జూలై31(నిఘా న్యూస్):** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నూతన ఛైర్‌పర్సన్‌గా ప్రీతి సుదాన్ నియమితులయ్యారు. 2025, ఏప్రిల్ 29వ తేదీ వరకు లేకుంటే.. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఆమె ఈ పదవిలో కొనసాగనున్నారు. ప్రస్తుతం యూపీఎస్సీ సభ్యురాలిగా ఆమె కొనసాగుతున్నారు. ఆగస్ట్ 1వ తేదీన గురువారం ఆమె యూపీఎస్సీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. అయితే ఇప్పటి వరకు యూపీఎస్సీ ఛైర్మన్‌గా ఉన్న మనోజ్ సోని.. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో కొత్త యూపీఎస్సీ ఛైర్మన్ నియామకం అనివార్యమైంది. ఇటీవల వరకు యూపీఎస్సీ ఛైర్మన్‌గా గుజరాత్‌కు చెందిన మనోజ్ సోని ఉన్నారు. 2029 ఏడాది చివర వరకు ఆయన ఆ పదవిలో కొనసాగవలసి ఉంది. కానీ వ్యక్తిగత కారణాలతో ఆయన ఆ పదవికి రాజీనామా చేశారు. మరోవైపు ఆ కొద్ది రోజుల ముందే.. మహారాష్ట్రలోని పుణె ట్రైయినీ కలెక్టర్ పూజా ఖేద్కర్ వ్యవహార శైలి వివాదాస్పదంగా మారింది. దానితోపాటు ఆమె దివ్యాంగుల కోటాలో ఐఏఎస్ పదవికి ఎంపికయ్యారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. సరిగ్గా అలాంటి వేళ యూపీఎస్సీ ఛైర్మన్ పదవికి మనోజ్ సోని రాజీనామా చేశారు. దీంతో ఆయన రాజీనామా రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే పూజా ఖేద్కర్ అంశానికి మనోజ్ సోని రాజీనామాకు ఎటువంటి సంబంధం లేదని ఇప్పటికే కేంద్రం స్పష్టత ఇచ్చింది. అదీకాక మనోజ్ సోని.. ప్రధాని మోదీకి అత్యంత సన్నిహితుడనే ఓ ప్రచారం సైతం సాగుతుంది. 1983, బ్యాచ్ ఐఏఎస్ అధికారి.. ప్రీతి సుదాన్. ఇక ప్రీతి సుదాన్ భర్త రణదీప్ సుదాన్ సైతం ఐఏఎస్ అధికారే. వీరిద్దరు ఆంధ్రప్రదేశ్ కేడర్ ఐఏఎస్‌లు. ఉమ్మడి ఏపీలోని వివిధ జిల్లాలకు వీరిద్దరు కలెక్టర్లుగా పని చేసిన విషయం విదితమే.

# ఆగస్టు చివరలో... హైదరాబాద్‌కు భారీ వర్షం ముప్పు

(మొదటిపేజీ తరువాయి)

అంచనా వేస్తున్నారు. ఆగస్టు 15 నుంచి 30 మధ్యకాలంలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదవుతుందని అంచనా వేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లు తున్నాయి. భారీ వర్షాల కారణంగా అసిఫాబాద్‌లో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటివరకు హైదరాబాద్‌లో 282.4 మిల్లీవిరీటర్ల వర్షపాతం నమోద్కెంది. అంటే సాధారణం (280.7 మిల్లీవిరీటర్ల) కంటే స్వల్పంగా ఎక్కువ వర్షపాతం నమోద్కెందన్నమాట. తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ఎ÷%-%లానింగ్ సొసైటీ డేటా ప్రకారం జూన్ మొదటి రెండు వారాల్లో భారీ వర్షాలు కురిశాయి. జూన్ చివరి వారంలో అధిక వర్షపాతం నమోద్కెంది. జుల్కెలో సాధారణం నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి. జుల్కె చివరివారంలో లోటు వర్షపాతం నమోద్కెంది. ఇక తెలంగాణలో రానున్న రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ప్రభావంతో రాష్ట్రంలో మరో



రెండ్రోజుల పాటు వర్షాలు కురుస్తాయని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. గడిచిన వారం పదిరోజులుగా రాష్ట్రంలో వర్షాలు కురుస్తూనే ఉన్నాయి.రాష్ట్రవ్యాప్తంగా జలాశయాలన్ని నిండు కుండలను తలపిస్తున్నాయి. ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులు నిండుతుండటంతో అధికారులు నీటిని దిగువకు వదులుతున్నారు. నిర్మల్, పెద్దపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మంచిర్యాల, హన్మకొండ, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, వరంగల్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి, సూర్యాపేట, యాదాద్రి భువనగరి, మహబూబ్‌నగర్, నారాయణపేట, వికారాబాద్, నల్గొండ, నాగర్ కర్నూల్ జిల్లాలకు మోస్తరు వర్షసూచనను ప్రకటించారు. హైదరాబాద్‌లో రానున్న రెండ్రోజులపాటు వాతావరణం పొడిగా ఉంటుందని సాయంత్రం వేళల్లో చిరుజల్లులు కురుస్తాయని వివరించారు.



కారేపల్లి మండల పరిధిలోని మాణిక్యారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తురుభాక కావేరి సంతాప సభకు కాంగ్రెస్ నాయకులు హాజరై నివాళులర్పించి. కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతి రావు.మల్లెల నాగేశ్వరరావు గుగులోత్ శ్రీను. దేగల ఉపేందర్ పప్పుల నిర్మల గన్యా నాయక్ భూక్యా చాందినీ మల్లేష్ రాజేందర్ పవన్ బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

*-కారేపల్లి, జులై 31 (నిఘా న్యూస్):*

## టీకాలు వేయించండి

### మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు



**రాజోలి, జులై 31 (నిఘా న్యూస్):** రాజోలి మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో గర్భిణీ స్త్రీలకు, శిశువులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు చెప్పారు. బుధవారం ఆయన రాజోలి మండల కేంద్రములోని సబ్ సెంటర్ లను విజిట్ చేసి ఏ ఎన్ ఎం లు ఆశా కార్యకర్తలు వైద్య ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. టీకా కేంద్రము నకు రాని వారిని వారి ఇంటికి వెళ్ళి టీకా కేంద్రానికి తరలించి టీకాలు ఇప్పించాలని ఆయన అన్నారు. టీకాలు గురించి అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. ఎవరూ కూడా తప్పి పోకుండగా అందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయాలని తెలిపారు. అలాగే కాన్పులు ఇంటి దగ్గర కాకుండగా ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులను చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిబి నోడల్ అధికారి జయప్రకాశ్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ కార్పొరేటర్ శ్రీవాణి హౌస్ అరెస్ట్



**హబ్సిగూడ, జులై 31 (నిఘా న్యూస్):** మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ప్రశ్నించేందుకు బిజెపి మహిళ మోర్చా చలో అసెంబ్లీ పిలుపుమేరకు బుధవారం రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణిని హౌస్ అరెస్ట్ చేశారు. అప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా హౌస్ అరెస్ట్ లు చేస్తున్నారని రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి మండిపడ్డారు. ప్రజా పాలన ఎక్కడ, మార్పు ఎక్కడ అని ఆమె ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం మీద లెక్చర్లు ఆపి ఆచరణలో చూపించదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులు చేసినంత మాత్రాన బిజెపి పార్టీ పోరాటాలు ఆపదని పేర్కొన్నారు. ఇప్పుడు ప్రజల పక్షాన నిలబడి ఉద్యమాలు చేస్తుందని వెల్లడించారు.

## 30 కోట్లతో ఉప్పల్ రహదారికి మరమ్మతులు

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసి పరిస్థితిని వివరించిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, జులై 31 (నిఘా న్యూస్):** ఉప్పల్-నారపల్లి మార్గంలో చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనులను వేగవంతం చేసే విధంగా చర్యలు చేపట్టనున్నట్లుగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఇవే కాకుండా ఈ మార్గంలో వాహన దారులకు ఇబ్బంది లేకుండా సుమారు రూ.30 కోట్లతో మరమ్మతులను సైతం చేపడుతున్నట్లుగా మంత్రి తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్ పరిస్థితులను బుధవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించడంతో పాటు నిధుల మంజూరు విషయాన్ని వెల్లడించారు. ఇదే కాకుండా ఆదివారం మంత్రి ఉప్పల్ కు వచ్చి ప్రత్యక్షంగా ఎలివేటెడ్ కారిడార్ పనులను, రోడ్డు పరిస్థితిని పరిశీలించనునట్టుగా చెప్పారని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.

## రాజీవ్ నగర్ లో ఎర్ర పోచమ్మ విగ్రహ ప్రతిష్ట



**కాప్రా, జులై 31 (నిఘా న్యూస్):** కాప్రా సర్కిల్ మీర్పేట్ హె చ్ బి కాలనీ డివిజన్ పరిధి రాజీవ్ నగర్ లో ఎర్ర పోచమ్మ అమ్మవారి శిలా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు జరిపారు. స్థానిక ప్రజల ఇష్ట దైవంగా బావిస్తున్న ఎర్ర పోచమ్మ దీవెనలతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండే విధంగా చూడాలని ఈ సందర్భంగా అమ్మ వారిని కోరుకున్నట్టు ఎమ్మెల్యే ప్రటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించని బడ్జెట్

- కడప ఉక్కు ప్రస్తావన లేదు కొప్పర్తి లిఇండస్ట్రియల్ కారిడార్ కు నిధులు లేవు
- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్,



**కడప, జూలై 31 (నిఘా న్యూస్):** కడప స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.రామ్మోహన్ సంయుక్తంగా పార్లమెంటులో జులై 23 ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పై ప్రెస్ మీట్ నిర్వహించారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన పూర్తి బడ్జెట్ అంకెల వెనుక, ప్రజల ప్రయోజనాలు లేవని వారు తెలిపారు. పరోక్ష పన్నులు ప్రజలపై పెంచారని, సంపన్నులకు, పేదలకు ఒకే పన్ను సరైంది కాదని, అప్పులు తెచ్చి ఆదాయాన్ని తెచ్చిపెట్టే రంగాల్లో ఖర్చు పెట్టకుండా దాటేసారని, లాభాల్లో ఉండే ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు కారు చౌకగా బిహెచ్ఎల్ లాంటి ఎన్నో ప్రభుత్వ సంస్థలను అప్పగిస్తున్నారన్నారు. పాలకులకు ప్రజల ఆర్థిక సమస్యల పరిష్కారంపై నిబద్ధత లేదన్నారు. దేశ లోని పేద, మధ్యతరగతి, వేతన జీవుల పక్షాన నిలిచి ఆలోచించే వామపక్ష మేధావులైన ఎం.పీ.లు పార్లమెంటులో బాగా తగ్గారన్నారు. బడ్జెట్లో దేశ హితులు, సంస్థలు చేసిన ఆర్థిక సర్వేలు పరిగణలోకి తీసుకోలేదని, ఉపాధి, ఉద్యోగ అవకాశాల పైన దృష్టి పెట్టలేదని, రోజు రోజుకు పెరుగుతున్న ప్రజల ఆహార వస్తువుల ధరలు అదుపు చేసే ప్రక్రియ లేదని, దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతులను తగ్గించే చర్యలు మరిచారని, దేశంలోనే 100 మంది వద్ద దేశంలోనే 41 శాతం ప్రజల సంపద పోగై ఉంటే, వారి నుండి క్యాపిటల్ ప్రైవేట్ ఇన్వెస్ట్మెంట్ పెట్టించడంపై చాలా స్లో పద్ధతి అనుకరిస్తున్నారని, వారి వద్ద పోగైన సంపద విలాసాలకు ఖర్చు చేస్తున్నారని దానికి నిదర్శనం ముకేశ్ అంబానీ కుమారుని పెళ్లికి ఐదు వేల కోట్లు ఖర్చు పెట్టడమేనని ఎత్తిచూపారు. దేశ ద్రవ్యలోటు తగ్గించుకోవడానికి ప్రజలపై మోయలేని భారాలు వేస్తున్నారని వారు విమర్శించారు.

# అబద్ధాల ప్రచారాన్ని మానుకోవాలి

### సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన కేంద్ర కమిటీ మాజీ కార్యదర్శి షేక్ షావలి



**జవహర్ నగర్, జూలై 31 (నిఘా న్యూస్):** గత 2023, డిసెంబర్-31 న సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన, సిపిఐ(ఎం.ఎల్) క్రాంతి, సిపిఐ(ఎం.ఎల్) రాంచంద్రన్ కు చెందిన సంస్థలు ఒకే సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీగా నిర్మాణం అయ్యాయని, గత రెండు రోజులుగా మూడు విప్లవ సంస్థల ఐక్యతపై మదు, క్రాంతి పేర్లతో నిజామాబాద్ బోదన్ కు చెందిన చాట్లగోపి చేస్తున్న అన్నిరకాల హీనమైన చౌకబారు, అబద్దాల కట్టుకథ ప్రచారాలను వెంటనే మాను కోవాలని సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన కేంద్ర కమిటీ మాజీ కార్యదర్శి షేక్ షావలి బుధవారం పంపిన పత్రిక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. లేనియెడల విప్లవ ప్రజానీకం తీసుకునే చర్యలకు తగిన గుణపాఠం చవిచూడక తప్పదని హెచ్చరించారు. గతంలో చాట్లగోపి ఆలియాస్ మదుగా ప్రతిఘటన పార్టీలో కొనసాగారని, కానీ పార్టీ వ్యతిరేక, చర్యలకు పాల్పడడమే గాకుండా వ్యక్తిగత ప్రయోజనాలకు పార్టీని అడ్డుపెట్టుకొని దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతన్న క్రమంలో పార్టీ నాయకత్వం తీవ్రంగా మందలించడం జరిగిందని అన్నారు. అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రానందున నెల రోజుల కిందట అన్నిరకాల బాద్యతల నుండి తొలగిస్తూ పార్టీ నుండి బహిష్కరణకు గురికాబడ్డారని వెల్లడించారు.

# వర్షాలు తగ్గడంతో ఊపందుకున్న వరి నాట్లు



### సన్న రకాల సాగుకే మొగ్గు చూపుతున్న అన్నదాతలు

**పెబ్బేరు, జూలై 31 (నిఘా న్యూస్):** ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వరుణుడు కరుణించడంతో జిల్లాలో విస్తారంగా వర్షాలు పడ్డాయి. దీంతో వాగులు, వంకలు, కాలువలు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి.వర్షాలు తగ్గడంతో పంటల సాగు విస్తీర్ణం పెరుగుతోంది.మండల వ్యాప్తంగా భారీ వర్షాలు దాదాపు 15 రోజుల పాటు పడడంతో పంటలు వేసేందుకు ఇబ్బందులు ఎదురైనా ప్రస్తుతం తగ్గడంతో రైతులు జోరుగా వరినాట్లను వేస్తున్నారు.కూలీలు దొరకకున్నా ఇతర గ్రామాల నుంచి తీసుకువచ్చి నాట్లను కొనసాగిస్తున్నారు.ఎరువులు కొనుగోలు చేస్తూ అదునుదాటుతుండడంతో త్వరగా వరినాట్లను పూర్తిచేస్తున్నారు. ప్రతి వానకాలంలో జూలై చివరి నాటికే 80 శాతానికి పైగా పంటలు పూర్తవుతుండగా ఈ సంవత్సరం కొంతమేర విస్తీర్ణం తగ్గింది.వరినాట్లకు ఆగస్టు చివరి వారం వరకు సమయం ఉండడంతో ఆలోపు ఎక్కువ మొత్తంలో సాగవుతుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి కూలీలు రైతులు వర్షాలు తగ్గడంతో వరి నాట్లను పెంచారు. తమ గ్రామాల పరిధిలో కూలీలు దొరకకున్న వేరే ప్రాంతాల నుంచి వచ్చిన కూలీలతో వరి నాట్లను వేస్తున్నారు. అవసరానికి కొంత ఎక్కువ కూలీ అయినా చెల్లించి సమయం మించిపోకుండ సాగును కొనసాగిస్తున్నారు. వర్షాలు పడితే ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉండడంతో ముందస్తుగా వరినాట్లను కొనసాగిస్తున్నారు. సన్న రకాల సాగు అధికం ఈ వానాకాలంలో వరిలో సన్న రకాలను ఎక్కువగా రైతులు సాగుచేస్తున్నారు. గడిచిన రెండేళ్లుగా మండలంలో వానకాలంలో సన్నాల సాగు పెరుగుతుంది. గతంలో కన్నా భూగర్భ జలాలు అధికంగా ఉండడం వల్ల రైతులు ఎక్కువగా సన్నరకాలకు మొగ్గు చూపుతున్నారు. మార్కెట్లో సన్నాలకు డిమాండ్ ఉండడం,ఇతర రాష్ట్రాల వ్యాపారులు కొనుగోలు చేస్తున్నందున ఎక్కువమంది రైతులు సన్నరకాల సాగుకు మొగ్గు చూపుతున్నారు. వ్యాపారులు కొనకున్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకునేందుకు అవకాశం ఉండడంతో రైతులు సన్న రకాలను సాగుచేస్తున్నారు.

# బోనాల పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి: బన్నాల



**చిలుకానగర్, జూలై 31 (నిఘా న్యూస్):** ఉప్పల్ బోనాల పండుగను పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత, బుధవారం జిహెచ్ఎంసి వివిధ శాఖల అధికారులతో కార్పొరేటర్ క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో అన్ని విభాగాల అధికారులతో మాట్లాడుతూ బోనాల పండుగకు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారు రోడ్ల పైన గుంటలు లేకుండా బీటీ పేచులు వేయాలని, శానిటేషన్ డిపార్ట్మెంట్ వారు అన్ని ఆలయాల వద్ద ప్లాస్టిక్ కవర్లు ఇవ్వాలని, బ్లీచింగ్ పౌడర్ ను చల్లి గుడి పరిసర ప్రాంతాలలో శుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, ఎంటమాలజీ విభాగం వారు గుడి పరిసర ప్రాంతాల్లో స్ప్రే చేయాల్సిందిగా ఆదేశించారు. అదేవిధంగా వాటర్ వర్క్స్ విభాగం అధికారులు ప్రజలకు మంచినీళ్ల లోటు లేకుండా సమయానుసారం మంచినీళ్లు సరఫరా చేయాలని ఆలయాలకు వెళ్లేదారిలో ఎటువంటి లీకేజీలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ సిబ్బంది ఆలయాలకు వెళ్లే దారిలో చెట్ల కొమ్మలను గుర్తించి పండగలోపు తొలగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం రజనీకాంత్ రెడ్డి, ఏఈ రవీందర్ రెడ్డి, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏఈ రాజ్ కుమార్, శానిటేషన్ విభాగం డి. ఈ. చందన, శానిటేషన్ సూపర్వైజర్ రాజేశ్వర్ రెడ్డి, ఎంటమాలజీ డిపార్ట్మెంట్ ఏ.ఈ.నరేష్ రెడ్డి, సిబ్బంది అజయ్, శేఖర్, బాలు, కేదార్ తదితరులు పాల్గొన్నారు.

## కల్నోల్ వీర రాజా రెడ్డి 22 వ వర్ధంతి

### నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**హబ్సిగూడ, జూలై 31 (నిఘా న్యూస్):** కార్గిల్ వార్ లో వీర మరణం పొందిన కెప్టెన్ ఆర్. వీర రాజ రెడ్డి 22 వ వర్ధంతి సందర్భంగా హబ్సిగుడ స్ట్రీట్ నంబర్-8 వద్ద గల ఆయన విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు అభినందనీయం అని ఆయన అన్నారు. దేశానికి సేవ చేసే క్రమంలో వీర మరణం పొందిన కెప్టెన్ రాజ రెడ్డి అందరికీ ఆదర్శంగా నిలిచారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి బిఆర్ ఎస్ పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మా రెడ్డి కంచర్ల సోమిరెడ్డి, ఉప్పల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ కైలాశ్ పతి గౌడ్ వీరేందర్ శ్యామ్ రాజమోహన్ రెడ్డి నాని కుటుంబ సభ్యులు మురళి దర్ సుచిత్ర రెడ్డి విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కంద్రవీధిలో నేడు ఎన్టీఆర్ పెన్షన్ భరోసా

### రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు



**శ్రీకాకుళం, జూలై 31 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక మత్స్య,సహకార బ్యాంకు,డైరీ డెవలప్మెంట్ శాఖ మంత్రి, టెక్కలి నియోజకవర్గ శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు టెక్కలి టెక్కలి కంద్రవీధిలో జరుగు ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కార్యక్రమంలో పాల్గొంటారని టిడిపి టెక్కలి మండల అధ్యక్షులు బాగాది శేషగిరి రావు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం టెక్కలి మేజర్ పంచాయతీలో గల కంద్రవీధిలో పింఛన్ పంపిణి కార్యక్రమం కంద్రవీధిలో పలు సమస్యల పర్యవేక్షణ కార్యక్రమం ఉంటుందని ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.అనంతరం టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఉదయం టెక్కలి జిల్లా హాస్పిటల్ లో అభివృద్ధి సలహా మండలి సమావేశంలో పాల్గొంటారన్నారు. కనుక టెక్కలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు హాజరుకావాల్సిందిగా ఆయన కోరారు.

## పదవీ విరమణ పొందిన పోలీసులకు సన్మానం



**కాప్రా, జూలై 31 (నిఘా న్యూస్):** రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన పి.ప్రదీప్ కుమార్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్, జి.శ్రీనివాసులు, సబ్ ఇన్స్పెక్టర్, షి టీం, కె.వెంకట రావు, అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్, లను సీపీ సన్మానం చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసు శాఖలో సమర్థవంతంగా క్రమశిక్షణతో పనిచేసి సేవలు అందించినందుకు అభినందించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమములో పి.ఇందిర, డీసీపీ అడ్మిన్, సుగుణ, చీఫ్ అకౌంట్స్ అధికారి, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సీహెచ్ భద్రా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి అందజేసిన కిషన్ రెడ్డి



**నల్లకుంట, జూలై 31 (నిఘా న్యూస్):** నల్లకుంట నరసింహబస్తీకి చెందిన సంజనకు, తిలక్ నగర్ కు చెందిన భాగ్యలక్ష్మికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ అమృత, కాచిగూడ సీనియర్ నాయకుడు రమేష్ యాదవ్, నల్లకుంట డివిజన్ కన్వీనర్ కే.బి.నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన కార్పొరేటర్



**గోల్నాక, జూలై 31 (నిఘా న్యూస్):** పేదలకు ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. శంకర్ నగర్ లోని కార్పొరేటర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అంబర్ పేట నియోజకవర్గానికి చెందిన 36 మంది లబ్ధిదారులకు రూ. 16.5 లక్షల విలువగల చెక్కులను కార్పొరేటర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కార్పొరేటర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అంబర్ పేట పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ మెన్ గా పనిచేసి పదవి విరమణ పొందిన సుబ్రహ్మణ్యంను తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ మెన్లు ఏం.గంగా, రాజు యాదవ్, ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట, జూలై 31 (నిఘా న్యూస్):*

# సమస్యలను గాలికి వదిలేసిన కార్పొరేటర్

## చిలుకా నగర్ డివిజన్ బిజెపి కార్యవర్గ సమావేశం



**చిలుకానగర్, జూలై 31 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ చిలుకా నగర్ డివిజన్ కార్యవర్గ సమావేశం బిజెపి చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సతీష్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, సీనియర్ నాయకులు గోనే అంజయ్య, పలుగుల యాదగిరి, గోపు సదానంద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో వారు మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో ప్రజల సమస్యలపై బిజెపి పోరాటం చేస్తుందని డివిజన్ పరిధిలోని పలు సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందిని ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన హామీలపై పోరాటం చేస్తామని ప్రజా సమస్యలపై, చిల్కానగర్ డివిజన్ అభివృద్ధి కోసం బిజెపి పోరాడుతున్నదని చిల్కానగర్ డివిజన్ లో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసేందుకు కృషి ప్రతిఒక్క కార్యకర్త పనిచేస్తున్నారని పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ భారీ విజయం సాధించిందిని మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ కి చిల్కానగర్ డివిజన్ లో దాదాపు ఐదువేల ఓట్ల మెజారిటీ వచ్చిందని కేంద్రంలో ముడోసారి బిజెపి అధికారంలోకి వచ్చిందని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని అయ్యారని రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుందని ఈసారి గ్రేటర్ ఎన్నికల్లో చిల్కానగర్ డివిజన్ లో కాషాయ జెండా ఏగరవేయడం ఖాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని కార్యకర్తలకు సూచిస్తూ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అజయ్ గుప్తా, వైద్యుల వీరారెడ్డి, గొట్టిముక్కల ప్రదీప్ కుమార్, పాల్వంచ విఠల్, శామీర్ పేట చంద్రయ్య, పుప్పాల వేంకటేష్, కావాలి నర్సింహ్మా, రామరాజు యాదవ్, భద్ర అశ్వన్, ఆరగంటి రాజేష్, సతీష్ రాయల, కొండల్ రావు, విద్యసాగర్, శ్రీనివాస్ రెడ్డి, ఆలే నరేందర్, ఎక్కలదేవి నర్సింహ్మాలు, కృష్ణ ముదిరాజ్, బొమ్మ రమేష్, యువమోర్చ అధ్యక్షులు డప్పు దత్తసాయి, మహిళా అధ్యక్షురాలు వల్లపు లావణ్య, ప్రభావతి, మమత, మాధవి, కావ్య గౌడ్, కొట్టం ఉపేందర్ రెడ్డి, పోలోజు శ్రీనివాస్ చారి, మడిపడిగే శ్రీనివాస్, కాసుల రామకృష్ణ గౌడ్, సుదర్శన్ రెడ్డి, నల్లు పురుషోత్తం రెడ్డి, సంజీవరెడ్డి, కృష్ణ నాయక్, ఎస్టీ మోర్చ అధ్యక్షులు సుమన్ నాయక్, తెలంగాణ సంపత్, జలగం సుధాకర్, పెరుమాళ్ శివ కుమార్, రాచకొండ శివకుమార్, శ్రీరాములు, పాస్తం సురేష్, కృష్ణ రెడ్డి, తాటికంటి కిరణ్, తాటికంటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులను పర్యవేక్షించిన అమృత



**నల్లకుంట, జూలై 31 (నిఘా న్యూస్):** నల్లకుంట డివిజన్ లోని సత్యా నగర్ బస్తీలో జలమండలి ఆధ్వర్యంలో జరుగుతున్న డ్రైనేజీ మరమ్మత్తు పనులను డివిజన్ కార్పొరేటర్ అమృత బుధవారం పర్యవేక్షించారు. గత కొద్ది నెలలుగా డ్రైనేజీ సమస్య కారణంగా బస్తీ వాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నారాయణగూడ వాటర్ వర్క్స్ జిఎం కృష్ణ,ఏఈ దివ్య, జిహెచ్ఎంసి అధికారి భావన తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం జిల్లాలో 39 మంది తహశీల్దార్ల బదిలీ

**శ్రీకాకుళం, జూలై 31 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లాలో 39 మంది తహశీల్దార్లను ప్రభుత్వం నియమించింది. ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు జిల్లా కలక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తహశీల్దార్ నియామక ఉత్తర్వులు విడుదల చేసారు.కలక్టర్ కార్యాలయం సి–సెక్షన్ సూపరింటెండెంట్గా బి. రాజేశ్వరరావును, పోలాకి మండల తహశీల్దార్ గా ఎం.సురేష్ కుమార్, కలక్టర్ కార్యాలయం హెచ్.సెక్షన్ సూపరింటెండెంట్ గా బి.ప్రకాశరావు కలక్టర్ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి.వి.సూర్యనారాయణ,కలక్టర్ కార్యాలయం డి.సెక్షన్ సూపరింటెండెంట్ డి.రామ మూర్తి,రణస్థలం మండల తహశీల్దార్ ఎన్.ప్రసాదరావు,వజ్రపు కొత్తూరు మండల తహశీల్దార్ పి.బాల, సారవకోట మండల తహశీల్దార్ కె.విజయ లక్ష్మీ,టెక్కలి సబ్ కలక్టర్ కార్యాలయ ఏ.ఓ.గా జీ.ప్రభాకర రాజులను ప్రభుత్వం నియమించింది. హిరమండలం తహశీల్దార్ గా బి.వెంకట రమణ,పొందూరు మండల తహశీల్దార్ గా ఎన్.రమేష్ కుమార్,ఇచ్ఛాపురం మండల తహశీల్దార్ గా ఎన్.వెంకట రావు,శ్రీకాకుళం ఆర్డీఓ కార్యాలయం ఏ.ఓ.గా జే.రామారావు, శ్రీకాకుళం మండల తహశీల్దార్ గా ఎస్.గణపతి,జలుమూరు మండల తహశీల్దార్ గా జీ.లక్ష్మీనారాయణ, గార మండల తహశీల్దార్ గా ఎస్.రమణా రావు, ఎచ్చేర్ల మండల తహశీల్దార్ గా ఏ.సింహాచలం,స్పెషల్ తహశీల్దార్ గేల్ శ్రీకాకుళం కె.శ్రీరాములు, పలాస మండల తహశీల్దార్ బి.సత్యం, మెళియాపుట్టి మండల తహశీల్దార్ గా ఎన్.హనుమంతరావు, నరసన్నపేట మండల తహశీల్దార్ గా టి సత్యన్నారాయణ,పాతపట్నం మండల తహశీల్దార్ గా ఎస్.కిరణ్ కుమార్,స్పెషల్ తహశీల్దార్ ఎస్.డి.సి.,ఎన్.పి.పి.కొవ్వాడ పి.వేణుగోపాల రావు,టెక్కలి మండల తహశీల్దార్ గా ఎస్.దిలీప్ చక్రవర్తి, కెఆర్ఆర్ తహశీల్దార్, ఆర్డీఓ కార్యాలయం శ్రీకాకుళం కె.ప్రవల్లిక ప్రియాను ప్రభుత్వం నియమించింది. బూర్జ మండల తహశీల్దార్ గా జే.ఈశ్వరమ్మ, ఎల్.ఎన్.పేట మండల తహశీల్దార్ గా వై.వి.పద్మావతి,కవిటి మండల తహశీల్దార్ గా బి.మురళీ మోహన రావు,జీ.సిగడాం మండల తహశీల్దార్ గా ఎం.శ్రీకాంత్ కోటబొమ్మాళి మండల తహశీల్దార్ గా ఆర్.అప్పలరాజు, కలక్టర్ కార్యాలయ ఇ సెక్షన్ సూపరింటెండెంట్ గా పి.సరోజినీ సరుబుజ్జిలి మండల తహశీల్దార్ గా ఎల్.మధుసూదన రావు,కొత్తూరు మండల తహశీల్దార్ గా బి.పాపారావు, సోంపేట మండల తహశీల్దార్ గా బి.అప్పలస్వామి,ఆర్డీఓ పలాస కార్యాలయం ఏ. ఓ.గా ఎస్.హైమావతి, కె ఆర్ ఆర్ తహశీల్దార్ టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయం బి.ఎస్.ఎస్.సత్యన్నారాయణ, కంచిలి మండల తహశీల్దార్ గా వై.జయలక్ష్మీ,లావేరు మండల తహశీల్దార్ గా వై.జోగారావు, మందస మండల తహశీల్దార్ గా బి.డి.వి.ప్రసాద రావులను ప్రభుత్వం నియమించింది.




సంగారెడ్డి జిల్లా మనూర్ మండలంలో నూతన బేకరీని ప్రారంభించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాక్స్ చైర్మన్ అంజిరెడ్డి మాజీ సర్పంచ్ సంజు పటేల్ గుండె రావు పాటిల్ ఈశ్వరప్ప డోవూరు వెంకట్ మల్లేష్ అశోక్ రావ్ సురేష్ నర్సు కొండ మాణిక్ గొండ తదితరులు పాల్గొన్నారు.

*-సంగారెడ్డి, జూలై 31 (నిఘా న్యూస్):*

## సామాజిక జాలపై బాలికలకు అవగాహన

### ధన్వాడ ఎస్సై రమేష్



**నారాయణపేట, జూలై 31 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కేంద్రంలోని గర్ల్స్ హైస్కూల్లో ధన్వాడ ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం సభ్యులు విద్యార్థినులకు పలు సామాజిక అంశాలపై మాటల ద్వారా పాటల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని చదువుకునే సమయంలో సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని సెల్ ఫోన్ వినియోగం వల్ల సమయం వృధా అవుతుంది. రీల్స్ చేసుకుంటూ చూసుకుంటూ సమయం వృధా అవుతుందని, అలాగే అమ్మాయిల ఫోటోలను మార్ఫింగ్ చేసి వేధింపులకు గురి చేయడం జరుగుతుందని తెలిపారు. కావున విద్యార్థినులు సెల్ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు.

# గోల్డ్ అప్రైజర్ లక్ష్మణరావు మృతి

## సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా మేనేజర్ కు వినతి పత్రం



**రాజాం, జూలై 31 (నిఘా న్యూస్):** పోభోస్ సంస్థ నియమించిన వ్యక్తి వచ్చి మీకు తొలగించడం జరిగింది. నేను అప్రైజర్ గా జాయిన్ అవుతానని వేధించడం వలనే ఉపాధి కోల్పోతాననే భయంతో మానసికంగా వత్తిడికి గురై కడియం లక్ష్మణరావు మృతి చెందాడని, ఈ మరణం పోభోస్ సంస్థ ప్రేరేపిత హత్య అని ఏఐటీయూసీ విజయనగరం జిల్లా కార్యదర్శి ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు అన్నారు.ఆంధ్రప్రదేశ్ ఆల్ బ్యాంకు గోల్డ్ అప్రైజర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాజాంలోని మృతుని కుటుంబానికి పరామర్శించారు. మృతుని భార్య మల్లేశ్వరి కథనం ప్రకారం పదిహేను రోజుల క్రితం నుండి ఒక వ్యక్తి వచ్చి నేను జాయిన్ అవ్వాలి,మీకు ఉద్యోగం నుండి మా సంస్థ తీసివేసిందని ఒత్తిడి చేసేవారని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్థ నుండి ఫోన్ ద్వారా మాట్లాడి మేము చెప్పినట్లు వింటే రూ.15 వేలు జీతం ఇస్తాం,లేకుంటే మిమ్మల్ని తీసేస్తాం అంటూ బెదిరించడం జరిగిందని, దీంతో తీవ్రంగా మానసిక ఒత్తిడికి గురికావడం జరిగిందని కన్నీరు పర్యాంతం అయ్యారు. అనంతరం సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా రాజాం బ్రాంచ్ మేనేజర్ కు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఆల్ బ్యాంకు అప్రైజర్స్ యూనియన్ నాయకులు కదారి దుర్గారావు, కె.మోహనరావు, ఎం.గణేష్, కె.రవి,రమణ,పుండరీకాక్ష, టి.రామారావు, ఎం.రవి,జే.సురేష్, డి.ప్రతాప్,బి.వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో చేరిన వైసీపీ నేతలు




**శ్రీకాళహస్తి, జూలై 31 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మేజర్ పంచాయతీ ఐదవ వార్డు మెంబర్, వైసీపీ నాయకుడు పురిమిల్ల మహబూబ్ బాషా జనసేన పార్టీలో చేరారు. మహబూబ్ బాషా నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. మహబూబ్ బాషా వృత్తి పరంగా న్యాయవాది నూర్ బాషా సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నగరం భాస్కర్ బాబు పట్టణ అధ్యక్షులు భాగ్య లక్ష్మి పాల్గొన్నారు.

## ఆజంపురాలో క్లాక్ టవర్ పనులు



**అజాంపుర, జూలై 31 (నిఘా న్యూస్):** అజంపూర డివిజన్ పరిధి చౌరస్తా వద్ద కొనసాగుతున్న క్లాక్ టవర్ నిర్మాణ పనులను డివిజన్ ఎంఐఎం కార్పొరేటర్ షేక్ మోహియుద్దీన్ అబ్రహం పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సకాలంలో పనులు పూర్తిచేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. డివిజన్ పరిధి పనులు చౌరస్తాలా సుందరీకరణలో భాగంగా ఈ క్లాక్ టవర్ నిర్మాణ పనులు చేపడుతున్నట్టు తెలిపారు.

## గడ్డి అన్నారంలో కార్పొరేటర్ పర్యటన



**గడ్డి అన్నారం, జూలై 31 (నిఘా న్యూస్):** గడ్డి అన్నారం బీజేపీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి శ్రీనగర్ కాలనీలో పర్యటించారు. స్థానికంగా ఉన్నవారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. తరచూ డ్రైనేజీ ఓవర్ లో సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని సరైన వీధి దీపాలు కూడా లేవని కార్పొరేటర్ దృష్టికి స్థానికులు తీసుకొచ్చారు. వెంటనే అధికారులతో సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ తెలిపారు. ఎలాంటీ ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకు రావాలన్నారు.

# సదాశివపేటలో బోనాల సంబురాలు






**సంగారెడ్డి, జులై 31 (నిఘా న్యూస్):** ప్రతి యేటా అషాడ మసంలో లాష్కర్ బోనాలు పండుగ ఉత్సవాలు ప్రారంభం కాగానే ప్రతి పల్లె పట్టణాల్లో గ్రామ దేవతలను పూజీస్తూ బోనాల ఉత్సవాలు ఘనంగా జరుపుతారు. బుధవారం సదాశివపేట మున్సిపాలిటీలో 23 వార్డు గురునగర్ కాలని ఎగమామిడి సునంద్ రవి గణేష్, మాణిక్య ప్రభు మందిరం కమిటీ, కౌన్సిలర్ వోదెల మాణిక్ రావ్ రాజేశ్వరి పి ఎస్ ఎం ఎల్, కాలని నల్ల శివలక్ష్మి సత్యనారాయణ గౌడ్ గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలో బోనాల పండుగ ఉత్సవం ఘంనంగా నిర్వహించారు. పట్టణంలో తమ బస్తీల నుంచి బోనాలు ఊరేగింపులుగా దుర్గమ్మ నల్ల పోచమ్మ అమ్మ వార్లకు అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పించారు. పట్టణ ప్రజల ఆయు ఆరోగ్యాలు సక్కంగా ఉంచాలని సకాలంలో వర్షాలు కురిపించి రైతులకు పంటలు పండే విధంగా చూడాలని గ్రామ దేవతలను వేడుకొన్నారు. అమ్మ వారి అనుగ్రహం వల్ల లోకం సుభిక్షంగా ఉట్టుందని భక్తులు నమ్మకం. కాలని మహిళలు బోనాలు ముస్తాబు చేసి ఊరేగింపులో పాల్గొని బోనాలను తమ కోర్కెలను తీర్చే అమ్మ వారిని కోరుకొన్నారు. ఈ బోనాల ఉత్సవంలో యువకులు చిన్న పిల్లల సైతం తమ డిజె స్టెప్పులు నృత్యాలు వేస్తూ అందరినీ అలరించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కృష్ణ గౌడ్ శంకర్ పల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ ఇన్చార్జి విరన్న విజయ్ రవి విశ్వేశ్వర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన పోలీసులను సన్మానించిన సిపి




**హైదరాబాద్, జూలై 31 (నిఘా న్యూస్):** హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన (36) మంది అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస రెడ్డి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీస్ శాఖలో దాదాపు 35–40 సంవత్సరాల సేవను అందించి అధికారులు సిబ్బంది శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర వహించారని కొనియాడారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం ఎన్నో సవాళ్ల ను ఎదుర్కొని విధులను సమర్ధవంతంగా నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తెచ్చారన్నారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామని సిపి తెలిపారు . రిటైర్మెంట్ అనంతరం ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జె.పరిమళ హానా నూతన్ ఐపిఎస్ జాయింట్ సిపి అడ్మిన్, శ్రీ.శ్రీనివాస్ ఛీఫ్ ఆకౌంట్స్ ఆఫీసర్, శ్రీదేవి ఎడిఓ, పోలీసు అధికారుల సంఘం అధ్యక్ష్యుడు యన్.శంకర్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గర్భిణి మృతి



**మనోహరాబాద్, జూలై 31 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై లారీ ఢీకొని గర్భిణీ మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. మనోహరాబాద్ నుండి మేడ్చల్ వైపు వెళ్తున్న బైక్ ను వేగంగా వచ్చిన లారీ బైక్ పై ఉన్న గర్భిణీ పై లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందగా కడుపులో నుండి పిండం రోడ్డుపై పడింది. అలాగే బైక్ నడిపిస్తున్న వ్యక్తికి స్వల్ప గాయాలు కాగా బాలుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారి బ్యాగులో లభించిన ఆధార్ కార్డు ప్రకారం సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మల్లుపల్లె గ్రామానికి చెందిన పనేటి రేణ(29) గా గుర్తించారు. కాగా బైక్ నడిపిస్తున్న వ్యక్తి తీవ్ర గాయాలు అయిన బాలుడిని తీసుకొని వెళ్లిపోగా అతను ఎక్కడికి వెళ్ళాడో సమాచారం సేకరిస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# కబడ్డీ అసోసియేషన్ ఎన్నికల నిర్వహణ పై కసరత్తు

- తుంబూరు దయాకర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం
- ఆగస్టు 20లోపు ఎన్నికలు నిర్వహించాలని తీర్మానం



**ఖమ్మం, జులై 31 (నిఘా న్యూస్):** కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు, పోటీల నిర్వహణ పై ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశము బుధవారం నిర్వహించింది. మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు ఆగస్టు నెల 20వ తేదీ లోపు నిర్వహించాలని తీర్మానించారు. అదేవిధంగా త్వరలోనే మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయి కబడ్డీ పోటీల నిర్వహించాలని అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే నిర్వహణ ఏర్పాట్ల పై దృష్టి సారించాలని నిర్ణయించారు. అలాగే రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ పోటీలు కూడా ఖమ్మం వేదికగా నిర్వహించాలని తీర్మానించారు. అసోసియేషన్ బలోపేతం అవ్వడం ద్వారా కబడ్డీ క్రీడను మరింత వెలుగులోకి తీసుకుని రావొచ్చని సభ్యులు నిర్ణయించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కటికల కృష్ణ ఫర్ బాబు, సామినేని హరిప్రసాద్, మోతారపు సుధాకర్, పిచ్చయ్య, మేకల మల్లిబాబు, నాగార్జున రెడ్డి, అయితం రాజు డాక్టర్ సుధాకర్, ప్రసాద్ రావు, వెల్లంకి స్వామి, మోదుగు మోహన్ రావు, సిహెచ్. సుధాకర్, వి.సత్యనారాయణ, కె.లాలయ్య మల్లేష్, చిలకా రాములు తదితరులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధి గూడ రవీందర్ భార్య గూడ జయలక్ష్మి జులై 10న రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందగా మృతురాలి కుటుంబ సభ్యులను అదే గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు పరామర్శించి, ఒక క్వింట బియ్యాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. వారిలో మహ్మద్ అబ్బాస్ ఆలీ, చిన్న అబ్బాసాలీ అబ్బాస్ మహిపాషా, అబ్జల్ ఉన్నారు.

*-పాలకుర్తి, జూలై 31 (నిఘా న్యూస్):*

## సోమేశ్వర స్వామి ఆలయంలో స్క్రాప్ వేలం

### ఆలయానికి రూ.30,185 ఆదాయం



**పాలకుర్తి, జూలై 31 (నిఘా న్యూస్):** పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో పాత ఇనుము సామాగ్రి ఇతర స్క్రాప్ వస్తువులను బహిరంగ వేలం ద్వారా కిలో చొప్పున విక్రయించగా రూ. 30,185 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. బుధవారం దేవస్థాన కార్యాలయంలో పాత ఇనుము సామాగ్రి ఇతర స్క్రాప్ వస్తువులకు బహిరంగ వేలం నిర్వహించారు. బహిరంగ వేలంలో పాత ఇనుప సామాను కిలో రూ. 30 చొప్పున 10 క్వింటాల 51 కేజీలకు రూ.30,153, ప్లాస్టిక్ సామాను కిలో రూ.4 చొప్పున 8 కేజీలు రూ.32, బహిరంగ వేలం ద్వారా పాలకుర్తి మండలం దుబ్బ తండాకు చెందిన బానోతు రాములు రూ.30,185 కు కొనుగోలు చేసినట్లు ఈవో తెలిపారు. ఈ వేలం పాటలో కొడవటూరు దేవాలయ ఈవో వంశీ, పాటదారులు, అర్చకులు పాల్గొన్నారు.

## తుమ్మల నరసయ్య కు నేతల నివాళి



**వలిగొండ, జూలై 31 (నిఘా న్యూస్):** వలిగొండ మండలంలోని నర్సాయిగూడెం నాకు చెందిన స్వర్గీయ మాజీ ఎంపీపీ తుమ్మల నర్సయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి వారి నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, ఆలేరు మాజీ శాసన సభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ ఎంపిపి నూతి రమేష్ రాజ్ కేసిరెడ్డి దయాకర్ రెడ్డి, కందాల రామకృష్ణా రెడ్డి, తుమ్మల దామోదర్, పాశం సతి రెడ్డి, తుమ్మల యూగందర్ రెడ్డి, చిట్టెడి జనార్ధన్ రెడ్డి, సి ఎన్ రెడ్డి, కుంభం విద్యాసాగర్ రెడ్డి, వెంకటపాపి రెడ్డి, సామ రాం రెడ్డి, పబ్బు శ్రీనివాస్, పలుసం సతీష్, తుమ్మల సంతోష్, కొడితల సురేష్, వల్లపు విజయ్, మోతె మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి



**వలిగొండ, జూలై 31 (నిఘా న్యూస్):** వలిగొండ మండలంలోని మాందాపురం గ్రామానికి చెందిన అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలు కావడంతో వారికి ఉందాటి కిష్టమ్మకు 25 వేలు, పలుసం శంకరయ్యకు 12 వేల రూపాయల చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి, పలుసం నవీన్, కుసంగి స్వామి, పలుసం శివ, దంతూరి అంజయ్య కుసంగి రాములు, సోలి పురం వెంకటరెడ్డి, పల్లెపు ముత్తిలింగం, పల్లపు చంద్రయ్య, కల్లకొరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




**స్టేషన్ ఘనపూర్‌లోని ఈ ఆర్ ఎల్ గార్డెన్ లో ఏడిఈ సత్యనారాయణకు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి పూలబొకే అందజేసి శాలువాతో సత్కరించారు. పాలకుర్తి ఎక్స్ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, పెద్ద తండా(బి) మాజీ సర్పంచ్ బాలు నాయక్, గూడూరు మాజీ సర్పంచ్ పుల్లయ్య, కాంట్రాక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.**

*-పాలకుర్తి జూలై 31 (నిఘా న్యూస్):*

# మహిళా ఎమ్మెల్యేలను కించపరిచిన కాంగ్రెస్

### సీఎం దిష్టిబొమ్మ దహనం



**బాలాపూర్, జూలై 31 (నిఘా న్యూస్):** అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలను అవమాన పరుస్తూ, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని టార్గెట్ గా చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అగౌరవ పరుస్తూ మాట్లాడినందుకు నిరసనగా బుధవారం మీర్పెట్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఆర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పే వరకు, నిరసన కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. మహిళలను మహిళలపై కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని, మహిళల ఆగ్రహానికి గురై ఈ ప్రభుత్వం ఎక్కువ కాలం కొనసాగదని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మీర్పెట్ మునిసిపల్ కార్పోరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ కార్పోరేటర్లు, కాంటెస్టెడ్ కార్పోరేటర్లు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వీరురెడ్డి, విజయలక్ష్మి, లతా, సురభి, లత, భరత్ నర్సిరెడ్డి, కార్పొరేటర్ లు బొక్క రాజేందర్ రెడ్డి, ఏనుగు అనిల్ యాదవ్, సిద్దల పెద్ద బీరప్ప, మాధవి, యూత్ ప్రెసిడెంట్ నాగరాజు, యాదగిరి, గోపి యాదవ్, బషీర్, జంగయ్య, మహేందర్, వెంకటేష్, వేముల భాస్కర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కురువ మల్లేశం సేవలు అభినందనీయం

### జిల్లా ఉపవైద్య ఆరోగ్య అధికారి డాక్టర్.రవీందర్ యాదవ్



**తాండూరు, జులై 31 (నిఘా న్యూస్):** తాండూరు పట్టణ కేంద్రంలోని జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో సబ్ యూనిట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కురువ మల్లేశం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా తాండూరు పట్టణ కేంద్రంలోని మంతటి పాండయ్య ఫంక్షన్ హాల్ లో పదవి విరమణ సన్మాన సమావేశం నిర్వహించారు. జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్, జిల్లా పరిధిలోని, డాక్టర్లు, వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని సబ్ యూనిట్ అధికారి కురువ మల్లేశం దంపతులకు పూలమాలలతో శాలువలతో ఘనంగా సన్మానించారు. పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్, డాక్టర్లు మాట్లాడుతూ సబ్ యూనిట్ అధికారి కురువ మల్లేశం అంకితభావంతో విధులు నిర్వహించే వారని, వారి సేవలను కొనియాడారు. అధికారులతో క్రమశిక్షణతో మెలిగే వారని పేర్కొన్నారు. వైద్య సిబ్బందికి వైద్య సేవలను అనుసరించి తర్ఫీదు ఇచ్చే వారని వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగి అయిన తర్వాత పదవి విరమణ అనేది తప్పనిసరి అని సూచించారు. కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపాల్, డాక్టర్ రషీద్, డాక్టర్ జలాలుద్దీన్, డాక్టర్ కిషోర్ రాథోడ్, డాక్టర్ రాకేష్,తదితర డాక్టర్లు పీహెచ్ఎన్ ఎలిజిబెత్, సి. హెచ్. ఓ రోజా కుమారి, యు.డి.సి.టి.రాజేశ్వరి, సూపర్వైజర్ అంబిక, తదితర సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# సరోజ దంపతులను సన్మానించిన కలెక్టర్

### పదవి విరమణ ఉద్యోగి జీవితంలో సర్వసాధారణం




**సిద్దిపేట, జూలై 3 (నిఘా న్యూస్):** జిల్లా బీసీ అభివృద్ధి అధికారిగా అంకిత భావంతో విధులు నిర్వహించి సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు పొంది పదవి విరమణ కాబడిన పి.సరోజ-ప్రభాకర్ దంపతులను బుధవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్, అధికారులు సన్మానించి ఆమెతో అనుబంధాన్ని పంచుకున్నారు. అనంతరం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి మాట్లాడుతూ సిద్దిపేట నూతన జిల్లా ఏర్పడిన నాటి నుండి జిల్లాలో బీసీ అభివృద్ధి సంక్షేమ శాఖలో విధులు నిర్వహించి, మరింత బాధ్యతతో మండల ప్రత్యేక అధికారిగా, ఋతు ప్రేమ కార్యక్రమం ఇన్చార్జిగా, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలన అధికారిగా అంకితభావంతో పనిచేసి అన్నింటిని విజయవంతంగా నిలిచిన సరోజ. సరోజ సేవలు మన అందరికి మంచి గుర్తింపును తెచ్చేలా కృషి చేసినందుకు గర్వపడాలని అన్నారు.ఇలాంటి అధికారులు అరుదుగా ఉంటారని కొడియాడారు. తోటి అధికారిగా అందరితో కలుపుగోలుగా ఉండడంతో పాటు కుటుంబంలో పెద్ద మనిషిగా అందర్నీ వ్యక్తిగతంగా ఆప్యాయంగా చూసుకునేవారని అన్నారు. పదవి విరమణ అనేది ఉద్యోగ జీవితంలో సాధారణమని ఇలాంటి సమర్థవంతమైన అధికారులు ఎప్పటికీ గుర్తుండిపోతారని రిటర్మెంట్ అనంతరం శేష జీవితంలో సామాజిక సేవ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీనివాస్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ దేవకీదేవి, డిఎస్సీడిఓ కవిత, సెట్విన్ అధికారి అమీనా, జిల్లా హార్టికల్చర్ అధికారి సువర్ణ, జిల్లా సంక్షేమ అధికారి శారద, డిఎస్ఓ తనుజ, కలెక్టరేట్ ఏవో రెహమాన్, డిపిఆర్ఓ రవికుమార్, డిఎం సివిల్ సప్లై హరీష్, ఈడీఎస్సీ కార్పొరేషన్ శ్రీరామ్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జగత్ కుమార్ రెడ్డి, జిల్లా పరిశ్రమలశాఖ అధికారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండస్ మెడికేర్ ఎన్నికల్లో సీఐటీయు విజయం

### కార్మిక సంఘం అధ్యక్షునిగా నాలుగు ఓట్లతో మల్లికార్జున్ గెలుపు



**మనోహరబాద్, జూలై 31 (నిఘా న్యూస్):** ఎన్నికల వరకే రాజకీయం ఆ తర్వాత కార్మికులందరూ అందరూ సమానమే వారందరి సంక్షేమానికి కృషి చేస్తాను. జె.మల్లికార్జున్ వివరణ ఇచ్చారు. మనోహరాబాద్ మండలం రామయపల్లిలోని ఇండస్ మెడికేర్ కంపెనీలో కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో సిఐటియు జయకేతనం ఎగురవేసింది. పరిశ్రమలో 46 ఓట్లు ఉండగా అందులో సీఐటీయూ తరుపున నిలబడిన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, పరిశ్రమ అధ్యక్షులు జె. మల్లికార్జున్ 25 ఓట్లు వచ్చాయి. ఐ ఎన్ టి యూసి తరుపున నిలబడిన ప్రత్యర్థికి 21 ఓట్లు రావడంతో 4 ఓట్ల మెజార్టీతో మల్లికార్జున్ గెలుపొందారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే తమ లక్ష్యం అన్నారు. గెలిచినా, ఓడిన కార్మికుల పక్షానే నిలబడతామని అన్నారు. ఎన్నికల అప్పుడు మాత్రమే రాజకీయాలు ఉంటాయని ఎన్నికల అనంతరం పరిశ్రమలోని కార్మికులందరూ సమానమేనని అన్నారు. ఎన్నికల సందర్భంగా తాము ఇచ్చిన ప్రతి హామీని నిలబెడతామని కార్మికులకు హామీ ఇచ్చారు. కాగా ఈ విజయాన్ని కార్మికులకే అంకితం చేస్తున్నన్నారు. సీఐటీయూ విజయకేతనం ఎగర వేయడంతో కార్మికుల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మల్లేష్, పరిశ్రమ యూనియన్ నాయకులు బాలేష్, తిరుపతి, గురుమూర్తి, ఉపేందర్, రమేష్, గోవింద్, సత్యనారాయణ, ధృశాంత్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన సదస్సు




**ముస్తాబాద్, జూలై 31 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో క్లోరోఫిల్ ఆర్గానిక్స్ కంపెనీ ఆధ్వర్యంలో వరి పొలాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వరిలో వచ్చే మోగి పురుగు ,అగ్గి తెగులు నివారణకు వరిలో అధిక పీలికలు రావడానికి వివరాలు తెలిపారు వసుధ1కేజీ క్లీన్సర్ 4 కేజీ దంట్టు గుళికలు వరిలో వచ్చే అగ్గి తెగులు - జింక్ - పురుగు నివారణకు 3 మోనార్క్ పురుగు నివారణకు ప్రొడక్ట్స్ రైతులు వాడుకోవాలని సూచించారు. క్లోరోఫిల్ ఆర్గానిక్స్ కంపెనీ యొక్క ప్రొడక్ట్స్ రైతులకు అందుబాటులో ఉన్నాయని సద్వినియోగం చేసుకోవాలని పత్తి కూరగాయలు పళ్ళతోటలకు కలిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా క్లోరోఫిల్ ఆర్గానిక్స్ వారి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏరియా మేనేజర్ మహిపాల్ మాట్లాడుతూ మోగి పురుగు,అగ్గి తెగులు నివారణకు కావలసిన మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. కేవలం సేంద్రీయ ఎరువుల వినియోగించిన ఆహారం తీసుకోవడం వలన మాత్రమే ఆరోగ్య జీవితం సాధ్యమని రైతులకు అలాగే భూసారం పెరిగి మొక్కలు పైరు ఆరోగ్యవంతంగా ఉండి అధిక దిగుబడులు వస్తాయని పేర్కొన్నారు పైరు గ వంతంగా ఉండి అధిక వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా ఎస్ ఓ శంకర్,శ్రీ రామ ట్రెడర్స్ స్థానిక డీలర్ కిషన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులను ఖండించిన కార్పొరేటర్



**హబ్సిగూడ, జూలై 31 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా బుధవారం బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో బుధవారం తెల్లవారు జామున హబ్సిగూడ కార్పొరేటర్ చేతనను హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై ఘోరమైన అత్యాచారాలు జరుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తుందని వెంటనే రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాలని ప్రభుత్వాన్ని కార్పొరేటర్ డిమాండ్ చేశారు.

## గుంతలమయమైన రోడ్లు పట్టించుకోని అధికారులు



**సిద్దిపేట, జూలై 31 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని జప్తి నాచారం గ్రామానికి మూడు వైపులా తారు రోడ్లు ఉన్నాయి ఒకటి ఆరేపల్లి శివారులోని రాజీవ్ రహదారి నుండి బొమ్మ కుంట మీదుగా జప్తినాచారం వెళ్ళుటకు ఉండగా, మరొకటి రాజీవ్ రహదారి టోల్ గెట్ నుండి తొగుటకు వెల్లె రోడ్డుకు మధ్యలో జప్తి నాచారం నుండి కొండపాకకు వెళ్లుటకు లింకురోడు ఉంది. అయితె ఈ గ్రామానికి ఉన్న ఇరువైపులరోడ్లపై, అనుమతులు లేని అక్రమంగా మట్టిని తరలిస్తున్న బారి వాహనాలు నిత్యం పదుల సంఖ్యలో అతి వేగంగా వెళ్లడంతో వాటి తాకిడికి ఇరువైపుల ఉన్న రోడ్లన్ని ధ్వంసమై గుంతలు ఏర్పడి ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. అంతేకాకుండా అక్రమ ఇసుక వాహనాలు కూడా అదే తీరులో వెళ్లడం వల్ల రోడ్లు మరింత అధికంగా ధ్వంసమైనాయి. ఈ రోడ్లపై జప్తి నాచారం గ్రామస్థులు వెళ్లాలంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని వెళ్ళవలసి వస్తుందనిన్న ప్రయాణికులు.

## కమిషనర్ ను కలిసిన కిరణ్ రాయల్



**తిరుపతి, జూలై 31 (నిఘా న్యూస్):** నగర కమిషనర్ నారపరెడ్డి మౌర్య ను జనసేనపార్టీ నేత కిరణ్ రాయల్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం ఇచ్చి ఇటీవలే తిరుపతి కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్న మౌర్యకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి ఇంటి ముందు గేటు విషయం పై చర్చించారు. స్థానిక దొడ్డ పురం వీధి వద్దనున్న భారీ చెట్టు పడిపోవుటకు సిద్ధంగా ఉందని అది ప్రమాదకరంగా ఉందని ఎప్పటికైనా ఇది ప్రమాదమని అలాగే నగరంలోని పలు సమస్యలను కమిషనర్ దృష్టికి వారు తీసుకెళ్లారు. వీటిపై స్పందించిన కమిషనర్ మౌర్య వెంటనే అధికారులను పిలిపించి ఈ సమస్యలపై తక్షణం చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో జనసేన నేతలు ఆకేపాటి సుభాషిని, సుమన్ బాబు, మనోజ్, ఆదికేశవులు, సాయి దేవ్,దుర్గ, సుమంత్, గోపి స్వామి, శాంతి యాదవ్, షరీఫ్, భాను, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## అల్పాహారాన్ని అందజేసిన లయన్ సభ్యులు



**కరీంనగర్ రూరల్, జూలై 31 (నిఘా న్యూస్):** లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు గట్టమనేని జన్మదినం సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ సేవా ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమం హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు అల్పాహారం వితరణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గుంటూరుపల్లి ఆధ్వర్యంలో కపిల్ బాల కుటీర్ హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు అల్పాహారం వితరణ కార్యక్రమం చేయడం జరిగినది.అనంతరం స్థానిక ఇటుక బట్టి నందు అల్పాహారం వితరణ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చింతల కిషన్ పటేల్, క్లబ్ సెక్రటరీ తోట రాజేందర్, బట్టు వెంకటేష్ ,కరీంనగర్ క్లబ్ స్మార్ట్ సిటీ ప్రెసిడెంట్ మంద వెంకటరమణారెడ్డి,ప్రెసిడెంట్ నాడెం భూమయ్య, సాయవేణి రవి యాదవ్, గూడ రమణారెడ్డి, బెల్లం నరేందర్, మాసినేని చక్రధర్, ఆసిరి సుమన్, బోద ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి పాఠశాలలో బోనాల వేడుకలు



**రామడుగు, జులై 31 (నిఘా న్యూస్):** బోనాల పండుగను పురస్కరించుకొని రామడుగు మండలం రుద్రారం గ్రామంలోని గీతాంజలి మోడల్ స్కూల్ లో బోనాల వేడుకలను విద్యార్థిని విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి వేషాలతో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన పోతురాజు వేషాలు అందరినీ అలంకరించాయి. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



వలిగొండ మండలం ట్రస్మా అసోసియేట్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను ట్రస్మ నాయకులు పాలకూర్ల వెంకటేశం జిల్లా నాయకులు కొమ్మగోని శ్రీనివాస్ గౌడ్ కలసి తీన్మార్ మల్లన్నకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానం చేయడం జరిగింది.

*-వలిగొండ, జూలై 31 (నిఘా న్యూస్):*

## సుజనా చౌదరికి ఘన స్వాగతం



**శ్రీకాళహస్తి, జూలై 31 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండలం గాజుల మండ్యం వద్ద మర్యాద పూర్వకంగా కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రసాదం అందించి శాలువాతో సత్కరించి, స్థానిక నాయకులను పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి వి అమర్ నాథ్,శివ రాయల్ యువ మోర్చ నాయకులు సజ్జా హరిష్, భరత్ నాయుడు, సాయి, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## మెకానిక్ కుటుంబానికి లక్షా 20 వేల సాయం

### కారు మెకానిక్ యూనియన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్



**షాద్ నగర్, జూలై 31 (నిఘా న్యూస్):** గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన కార్ మెకానిక్ శివ కుటుంబానికి అండగా నిలిచిన షాద్నగర్ కార్ మెకానిక్ యూనియన్ వివరాల్లోకి వెళితే షాద్ నగర్ నియోజకవర్గం లోని ఫరూక్నగర్ కి చెందిన శివ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో మరణించడం జరిగింది. అది తెలుసుకున్న కార్ మెకానిక్ యూనియన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో యూనియన్ తరపున లక్షా 20 వేల సాయాన్ని శివ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ షాద్ నగర్ కార్ మెకానిక్ యూనియన్ లో ఉన్న ప్రతి మెకానిక్ సంబంధిత ప్రతి కార్యానికి ప్రతి సమస్యకు యూనియన్ అండగా ఉంటుందని యూనియన్ పట్ల సహాయ సహకారాలు అందజేస్తామని ప్రతి మెకానిక్ కార్మికునికి మా యూనియన్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కార్ మెకానిక్ యూనియన్ ప్రెసిడెంట్ శ్రవణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్, మరియూ, హర్షవర్ధన్ రెడ్డి, జంగారెడ్డి, మధు గౌడ్, సునీల్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, తిరుపతయ్య గౌడ్, శ్రీను, గణేష్, ఇర్ఫాన్, ఉమర్, తరుణ్, సురేష్ గౌడ్, మధు గౌడ్, సుధాకర్ గౌడ్, శివ, దామోదర్, రాజు రెడ్డి, గోవింద్, మహేష్, రాజశేఖర్ రెడ్డి, మురళి రెడ్డి, వినయ్ రెడ్డి, నరేష్, రాకేష్ రెడ్డి, శ్రీకాంత్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## కొండయ్యను అభినందించిన కేంద్ర బృందం



**మధిర, జులై 31 (నిఘా న్యూస్):** ఢిల్లీ నుండి పల్లెకు పల్లె నుండి ఢిల్లీకీ ఏ సమాచారం అందాలి అన్న మాస్ మీడియా కమ్యూనికేషన్ స్కిల్స్ విభాగం చాలా అవసరం ఇది భావ ప్రసార వినిమయం ద్వారా ప్రజల్లోకి ఏ పథకాన్ని తీసుకువెళ్లాలన్నా అవగాహన ప్రచారం చాలా ముఖ్యం. ప్రచారంలో భాగంగా జానపద కళలతో జన జాగృతికీ కృషి చేస్తూ కళాకారులు ఎన్ని మాటలు చెప్పిన కొంతమంది ప్రజలు వినటానికి ఆసక్తి చూపించరు. అదే ఆట,పాట లఘు నాటికలు,జానపద నృత్యం రూపంలో ప్రజల్లో కీ చొచ్చుకు పోతాయి. అలాంటి జానపద కళల ద్వారా ప్రచారం చేస్తూ ప్రజల్లో చైతన్యాన్ని నింపే తీరుని ఎంపీడీఓ బి.వెంకటేశ్వర్లు ట్రాన్స్ లేటర్ జమీర్ ద్వారా కేంద్ర ప్రభుత్వ బృందానికి బుధవారం ఖమ్మంపాడు గ్రామంలో హెల్త్ సెంటర్ లో ఐకేపీ సభ్యులు ఏర్పాటు చేసిన ఆరోగ్య రుగ్మతులపై జాన పద గీతం గీతాన్ని ఆలపించిన సామాజిక సేవకులు మధిర ఆశా మిత్ర పీహెచ్సీ ఆరోగ్య పర్యవేక్షకుడు లంక కొండయ్యని కేంద్ర బృందం అభినందించింది. గతంలో కొండయ్య తెలంగాణ తరుపున ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా నాటి కమిషనర్ యోగితా రానా జిల్లా క్షయ నివారణ అధికారి డా.సుబ్బారావు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారిణి డా.మాలతి ద్వారా గుజరాత్ లో జరిగిన నేషనల్ సమ్మిట్ కార్యక్రమంలో టీబీ కళా జాత ద్వారా కొండ య్య ఏర్పాటు చేసిన కళా రూపాలుకు బెస్ట్ అవేరెనెస్ అవార్డు రావటాన్ని వారికీ వివరించాగా వారు కొండయ్యను అందించారు.

## నర్సింగ్ సూపరింటెండెంట్ లీలావతి పదవి విరమణ



**వికారాబాద్, జులై 31 (నిఘా న్యూస్):** వికారాబాద్ జిల్లా కేంద్రంలోనిజనరల్ప్రభుత్వఆసుపత్రిలో నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 2 గా విధులు నిర్వహిస్తున్న లీలావతి పదవి విరమణ పొందడంతో ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రయ్య, ఆర్ ఎం ఓ డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ ఆర్ ఎం ఓ డాక్టర్ చందర్, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ వన్ శాంతబాయి ఆధ్వర్యంలో ఉద్యోగి పదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ టు లీలావతి దంపతులకు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా నూతనంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న ఏ.డి. హఫీజ్, ఏ.ఓ. భారతికు పూలమాలలతో శాలువలతో సన్మానించి, ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని సూచించారు. వారి కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో కూడిన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 2 అమృత, శంకరమ్మ, ఆసుపత్రి డాక్టర్లు, నర్సింగ్ వైద్య సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతంగా సుబ్రహ్మణ్యస్వామి బ్రహ్మోత్సవాలు





- కంకణ విసర్జన, గజాఆవరోహణము, పాన్పు సేవతో ముగింపు...
- ప్రజలకు, భక్తులకు, ఉభయ దాతలకు, అధికారులకు, కమిటీ సభ్యులకు, నాయకులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు... ఎమ్మెల్యే
- పాన్పు సేవలో పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

**పాకాల, జూలై 31 (నిఘా న్యూస్):** చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, ఊట్లవారిపల్లి, ఆనందగిరి పై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి వారి 76వ ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు నేటితో ముగిసాయి. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు వేకువ జామున సుబ్రహ్మణ్యం స్వామి వారిని మేల్కొలిపి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి విభూది, చందన, కుంకుమ, పలు రకాల పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారిని దర్శించుకున్నారు. బుధవారం మధ్యాహ్నం స్థానికులతో, భక్తులతో ఉట్ల మహోత్సవం వైభవంగా జరిగింది. సాయంత్రం కంకణ విసర్జన, ధ్వజాఅవరోహణము పాన్పు సేవతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాన్పు సేవలో పాల్గొని శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామి వారి 76వ బ్రహ్మోత్సవ వేడుకలు గతంలో కన్నా ఈ సంవత్సరం ఘనంగా ఉత్సవాలు జరిగినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలు ఘనంగా జరగడానికి స్థానికులు, భక్తులు, ఆలయ అధికారులు, నూతన కమిటీ సభ్యులు, ఇతర అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వీరి సహాయ సహకారాలు మరువలేనివని ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటిసారిగా బ్రహ్మోత్సవాలు రావడం ఎమ్మెల్యే హోదాలో పట్టు వస్త్రాలను సమర్పించడం ఉత్సవాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి అధికారులతో మాట్లాడి భక్తులకు ఇటువంటి అసౌకర్యాల్లో కలవకుండా విజయవంతంగా బ్రహ్మోత్సవాలు ముగిశాయని, ప్రతి సంవత్సరం ఇదేవిధంగా బ్రహ్మోత్సవాలు కలిసికట్టుగా పనిచేసి ఘనంగా జరుపుకోవాలని కోరారు. పాన్పు సేవలో పాల్గొని శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణతో ఆలయ కమిటీ సభ్యులు నానికి శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని భగవంతుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

# రహదారి భద్రతపై అవగాహన కల్పించాలి

**తిరుపతి, జులై 31 (నిఘా న్యూస్):** జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీసు ఆరోగ్య శాఖ తదితర అధికారులతో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని తెలిపారు. నాయుడుపేట దగ్గర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు చనిపోయారని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఆయా శాఖల వారీగా బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రమాదం జరిగిన తర్వాత సమాచారాన్ని హెల్త్ డిపార్ట్మెంట్ వారు ఐ రాడ్ వెబ్ సైట్, నందు అన్ లైన్ లో పొందుపరచాలని తెలిపారు. గుడ్ సమా రిటన్ ప్రమాదం జరిగినప్పుడు దగ్గరగా ఉన్న వ్యక్తులు ప్రమాదం జరిగిన గంటలోపు (గోల్డెన్ టైం) సమాచారం అందించిన, ఆసుపత్రికి తరలించేలా చర్యలు చేపట్టి వ్యక్తి ప్రాణాలు కాపాడిన వ్యక్తికి ప్రశంసా పత్రంతో పాటు రూ.5000 నగదు బహుమానంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని ప్రమాదకర మలుపుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా రవాణా అధికారి ఆదినారాయణ, పి డి నేషనల్ హై వే తిరుపతి వెంకటేశ్వర్లు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీహరి, రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు, తదితరులు పాల్గొన్నారు.



# ఎంబీఏ హెల్త్ కేర్.. హాస్పిటల్ మేనేజ్ మెంట్ కోర్సులో ప్రవేశాలు

**పటాన్ చెరు, జూలై 31 (నిఘా న్యూస్):** గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, ఎంబీఏ హెల్త్ కేర్ అండ్ హాస్పిటల్ మేనేజ్ మెంట్ పేరిట ఇటీవల ప్రారంభించిన కొత్త కోర్సులో ప్రవేశాలు కొనసాగుతున్నట్టు కోర్సు సమన్వయ కర్త డాక్టర్ ఐబీ.రాజు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ మెడిక్ జోన్ (ఏఎంటీజెడ్), అకాడమీ ఆఫ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ (ఏహెచ్ఏ)ల సంయుక్త సహకారంతో దీనిని ప్రారంభించామన్నారు. ఆరోగ్య పరిరక్షణకు తదుపరి తరం నాయకులను రూపొందించే లక్ష్యంతో ఈ రెండేళ్ల పూర్తికాల ఎంబీ ఏ కోర్సును ఆరంభించామని, ఆరోగ్య సంరక్షణ రంగంలోని చిక్కులతో అధునాతన నిర్వహణ పద్ధతులను ఇది అనుసంధానిస్తుందని డాక్టర్ రాజు తెలిపారు. హెల్త్ కేర్ పరిశ్రమ నిపుణులతో అనుసంధానం కావడానికి, ఆరోగ్య పరిరక్షణ రంగంలోని ఆధునిక ధోరణలతో పాటు ఆ రంగ అభివృద్ధిపై కూడా అవగాహన ఏర్పరచుకునే వీలుందన్నారు. ఈ కోర్సు చదవాలనుకునే ఔత్సాహికులు గీతం వెబ్ సైట్ (https://apply.gitam.edu) ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని డాక్టర్ రాజు తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు, ఆర్థిక అవసరం ఉన్నవారికి ఉపకార వేతనాలు (స్కాలర్ షిప్ లు) అందుబాటులో ఉన్నాయన్నారు. అర్హత, ప్రవేశ వివరాలు, స్కాలర్ షిప్ గురించి మరింత సమాచారం కోసం పి.మల్లేశ్వరరావు 99 488 777 55ని సంప్రదించాలని ఆయన సూచించారు.

# ఆగస్ట్ 5 లోపు.. అన్నా క్యాంటీన్ల పనులు పూర్తి కావాలి

### వినాయకసాగర్ ను శుభ్రంగా ఉంచండి

### మున్సిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య

**తిరుపతి, జూలై 31 (నిఘా న్యూస్):** తిరు పతి నగరపాలక సంస్థ పరిధిలో పునః ప్రారంభానికి సిద్ధం చేస్తున్న అన్నా క్యాంటీన్ల పనులు ఆగస్ట్ 5 లోపు పూర్తి చేయాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం తెల్లవారుజామున రాజన్న పార్కు సమీపంలోని మస్టర్ గది వద్ద ఉద్యోగుల హాజరు నమోదును కమిషనర్ పరిశీలించారు. అందరూ టైం ప్రకారం విధులకు హాజరు కావాలని, పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం స్వీమ్స్ కూడలి,న్యూ బాలాజీ కాలని, ముత్యాల రెడ్డి పల్లి,ఇఎస్ఐ హాస్పిటల్ వద్ద గల అన్నా క్యాంటీన్ల వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వినాయకసాగర్ వద్ద గల 5 ఎం.ఎల్.డి మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. ఇంజినీరింగ్ అధికారులు మురుగునీరు శుద్ధి చేసే విధానాన్ని వివరించారు. అనంతరం వినాయక సాగర్ ను సందర్శించి వాకర్స్ తో మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 5 లోపు అన్నా క్యాంటీన్లు ప్రభుత్వం సూచనల మేరకు అన్ని హంగులతో సిద్ధం చేయాలని, ఇందులో రాజీ పడే ప్రసక్తే లేదని ఆగస్టు 15వ తేది అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరగాలని ఇంజినీరింగ్ అధికారులను హెచ్చరించారు. నగరంలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని హెల్త్ అధికారులను ఆదేశించారు. వినాయకసాగర్ లో మరుగుదొడ్లు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. సాగర్ లో పారిశుద్ధ్యం సరిగా లేదని వెంటనే శుభ్రం చేయాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న అన్ని పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డి.ఈ లు మహేష్, శ్రావణి, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే బలరాముడి ప్రజా దర్బార్

### కోరుకొండ ఎంపీడీవో కార్యాలయంలో మొదలైన జనవాణి



**కోరుకొండ, జూలై 31 (నిఘా న్యూస్):** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అడుగులు వేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వినూత్నంగా ఆలోచన చేసి జనవాణి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమం బుధవారం నుంచి లాంఛనంగా ప్రారంభమైంది. తొలి ప్రజాదర్బార్ కార్యక్రమం కోరుకొండ ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ప్రారంభించారు. ఉదయం 10 గంటల నుంచి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరుకొండ మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను అత్యంత సావధానంగా సహనంతో విని వాటి పరిష్కారానికి అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడారు. ముఖ్యంగా ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్ల వంటి సమస్యలతో ప్రజలు వినతి పత్రాలు అందించారు. వీటితోపాటు పంటలు దెబ్బతిన్న రైతులు, రోడ్లు డ్రైనేజీ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే బలరామకృష్ణకు అందించారు. ప్రతి సమస్యను ఎంతో శ్రద్ధతో పరిశీలించిన ఎమ్మెల్యే బలరామకృష్ణ ఆ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలను అప్పటికప్పుడే చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ప్రజల నుంచి అర్జీల రూపంలో స్వీకరిస్తున్న సమస్యలను సకాలంలో పరిష్కరించి న్యాయం చేస్తామన్నారు. ప్రజా దర్బార్ కు వచ్చే అర్జీలలో న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా, ధర్మబద్ధంగా ఉన్న ప్రతి అర్జీని తమ బృందం పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజలందరికీ సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ఈ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని చేపట్టామని స్పష్టం చేశారు. రాజానగరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మిగిలిన నియోజకవర్గాలకు ఆదర్శంగా రోల్ మోడల్ గా తీర్చిదిద్దడమే తన కర్తవ్యంగా పేర్కొన్నారు. ఈ మహా యజ్ఞానికి అధికారులంతా సహకరించాలని ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రాజానగరం నియోజకవర్గాన్ని ప్రశాంతమైన అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.



సీనియర్ జర్నలిస్టు, డా"మార్గం లక్ష్మీ నారాయణ తల్లి, మార్గం మంగమ్మ (90) అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబ సభ్యులను పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. వారి వెంటకాకిరాల హరిప్రసాద్, హనుమండ్ల తిరుపతి రెడ్డి, మేడారపు అశోక్. పులి గణేష్, ప్రసాద్ రెడ్డి, మొగుళ్ల కుమార్, మండల పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

*-పాలకుర్తి, జూలై 31 (నిఘా న్యూస్):*

## ఉచిత దోమతెరల పంపిణీ



**వరంగల్, జులై 31 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని వరంగల్ పట్టణ నిరాశ్రయుల కేంద్రంలో బుధవారం 41వ డివిజన్ ఉరుసు బొడ్రాయి ప్రాంతానికి చెందిన ప్రాథమిక ఆరోగ్య వైద్యుడు కోట యాదగిరి సీజనల్ వ్యాధులు ప్రజలకు వ్యాపించకుండా ఉండుటకు దోమతెరలు 30 మందికి పంపిణీ చేయడం జరిగినది. యాదగిరి వారి తల్లిదండ్రుల పేర్లతో కె ఎల్ వి సేవా సమితిని ఏర్పరచుకొని గత 15 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎండాకాలంలో మజ్జిగ ప్యాకెట్స్ వితరణ చలికాలంలో రగ్గులు దుప్పట్లు అందజేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవేర్నెస్ కల్పిస్తూ ఉచిత వైద్య సర్వీసు అందిస్తూ వైద్య వృత్తిలో జీవనం కొనసాగిస్తున్నారు.

## డీకే నగర్ లో మైసమ్మ బోనాలు

### జాతరలో బోన మెత్తిన మాజీ ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్, జూలై 31 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో గల 40 వ డివిజన్లోని డీకే నగర్ లో బుధవారం మైసమ్మ బోనాల జాతర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తొలి మేయర్ వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై నెత్తిపై బోనం ధరించి మైసమ్మ ఆలయం వైపు కదిలారు. డీకే నగర్ ప్రజలు మహిళలు భారీగా తరలి వెళ్లి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. స్థానిక ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు. కరీమాబాద్ బీరన్న నగర్ లో బుధవారం మైసమ్మ దేవాలయ నిర్మాణానికి తాను శాయశక్తులా కృషి చేస్తానని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు ఆషాఢ మాసంలో బీరన్న నగర్ లోని మహిళలందరూ నెత్తిపై బోనాలు ధరించి డప్పు వాయిద్యాలతో మైసమ్మ దేవాలయం చేరుకొని నైవేద్యం టెంకాయలు కట్న కానుకలు సమర్పించినారు. కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ మైసమ్మ తల్లి అనుగ్రహము ఆశీస్సులతో తాను బీరన్న నగర్ ప్రజలకు మౌలిక సదుపాయలతో పాటు గుడి నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బోనాల జాతరలో స్థానిక నాయకులు బొల్లం యాకయ్య రాధమ్మ వెంకటమ్మ వనం పద్మ ఎల్లమ్మ శ్వేత బొల్లం రాజు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గోకవరం రానున్న స్పీకర్

### స్పీకర్ పర్యటన ఏర్పాట్లపై అధికారుల పరిశీలన



**గోకవరం, జులై 31 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తంటికొండ పర్యటన నిమిత్తమై అధికారులు అప్రమత్త మయ్యారు. స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన తంటికొండకు రూ.3.75 కోట్ల రూపాయల సిసి రోడ్డుకు స్పీకర్ శంకుస్థాపన చేయనున్నారు. గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు ఆయన గోకవరం చేరుకోనున్న నేపథ్యంలో ఇంచార్జ్ తాసిల్దార్ రజని, ఎంపీడీవో గోవిందు ఆధ్వర్యంలో శానిటేషన్ పనులను పర్యవేక్షణ జరిగింది. మధ్యాహ్నం రెండు గంటలకు గోకవరం ఎరుకల దిబ్బ కాలనీ వద్ద స్పీకర్ శంకుస్థాప చేయనున్నారని తదుపరి టిడిపి నాయకులు, తంటికొండ దేవస్థాన మాజీ చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర ఇంటి వద్ద ఏర్పాటు చేసిన అల్పాహార విందులో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో భాగంగా తంటికొండ ఘాట్ రోడ్డుకు శంకుస్థాపన చేసి స్వయంభు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటారని,తిరుగు ప్రయాణంలో స్థానిక టిడిపి కార్యాలయం వద్ద నాయకులతో ఆత్మీయ సమావేశంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పాల్గొంటారని టిడిపి నాయకులు తెలిపారు.

## జెడి నరేంద్రకు ఘన సన్మానం



**కరీంనగర్, జులై 31 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ నరేంద్ర పదవి విరమణ సన్మాన సభను బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో జెడి నరేంద్రను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు సందబోయిన ప్రసాద్ యాదవ్, మానకొండూరు మండల కార్యదర్శి జిట్ట కొమురెల్లి యాదవ్, గంగిపల్లి సహకార సంఘం అధ్యక్షుల పరుశురామ్ యాదవ్, తీగల గుట్టపల్లి సహకార సంఘ డైరెక్టర్ అట్ల లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




తెలంగాణ నూతన గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేసిన జిష్ణు దేవ్ వర్మకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్.
– సోమాజిగూడ, జూలై 31 (నిఘా న్యూస్):

# పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి

# ఆశావాహుల హడావుడి

- గతంలో ఉన్న రిజర్వేషన్ మారితే ఎవరు.?
- మారకపోతే ఎవరు?
- ఒక్కో పార్టీ నుండి ముగ్గురు లేదా నలుగురు ఆశావహులు



**పెబ్బేరు, జూలై31 (నిఘా న్యూస్):** పంచాయతీలకు త్వరలో ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి నెలకొంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో ఆశావాహులలో జోష్ పెరిగింది. సర్పంచుల పదవీకాలం పూర్తయి ఆరు నెలలు అవుతుండగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ల పదవీకాలం ఈనెల ఐదున ముగిసిన విషయం తెలిసిందే, పంచాయతీ ఎన్నికలు త్వరలో నిర్ణయిస్తామని ఆగస్టు మొదటి వారంలోగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని అధికారులకు సీఎం ఆదేశాలు ఇచ్చారు.దీంతో పల్లెల్లో ఎన్నికల సందడి ఏర్పడింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆశావహులు ఇప్పటికే ప్రజలను,ఆయా గ్రామాలలో మచ్చిక చేసుకునే పనిలో పడ్డారు. పెబ్బేరు, శ్రీ రంగాపురం మండల్లాలో కలిపి 37 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.గతంలో ఉన్న రిజర్వేషన్ మారితే ఎవరు, మారకపోతే ఎవరు పోటీచేయాలని దీనిపై గ్రామాల్లో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఒక్కొక్క పార్టీ నుండి ముగ్గరు లేదా నలుగురు ఆశావహులు పోటీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.గ్రామాలలో పలు సేవా కార్యక్రమాలతో పాటు ఆరు గ్యారెంటీల పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. మరోపక్క బీఆర్ఎస్ సైతం ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకుని పంచాయతీలో గెలవాలని చూస్తోందనే సమాచారం. అలాగే నాగర్ కర్నూల్ ఎంపీ పార్లమెంటు ఎన్నికల్లో రెండో స్థానంలో ఉండటంతో బీజేపీ పార్టీకి చెందిన యువత కూడా ఈ పంచాయతీ ఎన్నికల్లో నిలబడి గెలవాలని వారం రోజుల క్రితం మండలంలో బీజేపీ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి చర్చించినట్లు తెలిసింది. తాజా, మాజీలు కొత్త వ్యక్తులు సర్పంచ్ కోసం పోటీ చేసేందుకు నిమగ్నమై ఉన్నారు.స్థానిక సంస్థలు ప్రభుత్వం ఉన్న రిజర్వేషన్లు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. ముఖ్యంగా బీసీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను పెంచడం కోసం బీసీ జన గణన చేస్తామని ప్రకటించింది ప్రస్తుతం రిజర్వేషన్లు పరిశీలిస్తే పదిహేను శాతం ఎస్సీలకు ఆరు శాతం ఎస్టీలకు 24 శాతం బీసీ రిజర్వేషన్లను ఇప్పటికే అమలై ఉన్నాయి. రాజ్యాంగం ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఓసారి స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలి. ఈ క్రమం తప్పకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఆ పంచాయతీలకు కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు వస్తాయి. ఆరు నెలల నుంచి పంచాయతీ ఎన్నికలు జరగక పోవడంతో పంచాయతీలకు కావలసిన నిధులు ఆగిపోయాయి. దీంతో గ్రామ పంచాయతీలో ప్రజలకు కల్పించాల్సిన సదుపాయాలకు కావలసిన నిధులు రాక పోవడంతో పాలన కుంటుపడుతుంది. సీఎం రేవంత్ రెడ్డి పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఆగస్టు మొదటి వారంలోపు ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని, అదికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంలో గ్రామాలలోని పంచాయతీ ఎన్నికలు త్వరలో రానున్నట్లు తెలుసుకున్న ఆశావహులు గ్రామాలలో ఎన్నికల సందడి నెలకొంది.

## సైకిల్ పై ఏసీపి చక్రపాణి పెట్రోలింగ్

### పాల్గొన్న ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి



**ఉప్పల్, జూలై 31(నిఘా న్యూస్):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిలుకనగర్, కుమ్మరి బస్తీ తదితర ప్రాంతాలలో మల్కాజిగిరి ఏసిపి చక్రపాణి, ఉప్పల్ సిఐ ఎలక్షన్ రెడ్డి లు బుధవారం సాయంత్రం సైకిల్ పెట్రోలింగ్ నిర్వహించారు.రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు ప్రతిరోజు ఈ సైకిల్ పెట్రోలింగ్ ఒక్కో ప్రాంతంలో కొనసాగుతుందని ఏసిపి చక్రపాణి తెలిపారు. చిలుకా నగర్ చౌరస్తాలో విద్యార్థులకు, ప్రయాణికులకు డ్రగ్స్,ఉమెన్ అర్స్మెంట్, దొంగతనాలు తదితర నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ సీఐ లక్ష్మీ మాధవి పాల్గొన్నారు.

## రా చెరువును పూడ్చి వేస్తున్న కబ్జాదారులు

### ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం

### ఆందోళన వ్యక్తం చేసిన మత్స్యకారుల సంఘం



**బోడుప్పల్, జూలై 31 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రా చెరువు బఫర్ జోన్‌లో అక్రమార్కులు ట్రాక్టర్లతో మట్టి పోస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా మత్స్యకారుల సంఘం నాయకులు సురేష్ ముదిరాజ్ మాట్లాడుతూ చెరువు చుట్టూ జరుగుతున్న అక్రమాలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పుడు అధికారులు హామీ ఇస్తూ అక్రమాలు చేసే వారు ఎంతటి వారైన ఉపేక్షించేది లేదన్నారు. తాజాగా ఓ వ్యక్తి ట్రాక్టర్ తో రా చెరువులోని బఫర్ జోన్ లో మట్టి పోస్తున్న వైనం చూస్తూ ఎలా ఊరుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ రోడ్డు ఎవరికీ స్వలాభం కోసం, ఇలా పోస్తున్న వాళ్లపైన సరియైన చర్యలు తీసుకోక పోవడం వల్లనే ఎవరికీ భయం లేక ఇష్టానుసారంగ వ్యవహరిస్తున్నారన్నారు. చెరువులను కాపాడవలసిన ఇరిగేషన్ అధికారులు ఏమి పర్యవేక్షిస్తున్నారు. ఎన్నిసార్లు ఈ అక్రమార్కులపై ఫిర్యాదు చేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా వారిని సమర్థిస్తున్నారని బోడుప్పల్ ప్రజలందరికీ అర్థమవుతుందన్నారు. ఈ అక్రమాలపై ఎన్నిసార్లు అధికారులను ప్రశ్నించిన ఇరిగేషన్ వారు మున్సిపల్ వారిపై మున్సిపల్ వారు ఇరిగేషన్ వారిపై చెప్పి కాలయాపన చేయడమే తప్ప జరుగుతున్నది ఏమీ లేదన్నారు. ఈ అక్రమాల విషయం లో అధికారులు ఏమిచేస్తారో వేచి చూడాలన్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై, వారిని ప్రోత్సహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో న్యాయం జరిగేంత వరకు మత్స్యకారుల సంఘం పోరాడు తుందన్నారు.

## పరవళ్ళు తొక్కుతున్న కృష్ణమ్మ

### పెరిగిన వరద ప్రవాహంతో, తీర ప్రాంత ప్రజలకు హెచ్చరిక



**వనపర్తి, జూలై 31 (నిఘా న్యూస్):** ఎగువ ప్రాంతంలోని ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాల నుంచి వస్తున్న నీటి ఉధృతితో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో అధికారులు 41స్పిల్ వే గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.జూరాలకు భారీగా వరద నీరు చేరడంతో ప్రాజెక్టు నుంచి కృష్ణానదిలోకి నీరు వదలడంతో బీచుపల్లి పుణ్యక్షేత్రం వద్ద కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతు కింద ఉన్న శ్రీశైలంకు చేరుతుంది. పెబ్బేరు మండలం రంగాపురం పుష్కర ఘాట్ వద్ద పుష్కరఘాట్లను ఆనుకుని నదిలో నీట ప్రవాహం ఉండటంతో సందర్శకులు కృష్ణమ్మ పరవళ్లను తిలకించేందుకు వస్తున్నారు. ప్రవాహం తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరుగుతున్నది. ఎగువనుంచి వరద నీరు వస్తుండటంతో నీటి ప్రవాహం అంతకంతకూ అధికమవుతున్నది. నాలుగు రోజుల క్రితం తగ్గుముఖం పట్టిన వరద ప్రవాహం, మంగళ, బుధవారం నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది. వరద ఉధృతి అధికంగా ఉండటంతో నదీ తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నదిలోకి ఎవరూ వెళ్లొద్దని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి సూచించారు. బుధవారం ఉదయం నుంచి నదిలో వరద ప్రవాహం అనూహ్యంగా పెరగడంతో నదీతీర గ్రామాలను అప్రమత్తం చేశారు.

## భూ తగాదాలపై పోలీసుల అవగాహన



**అడ్డగూడూరు, జూలై 30 (నిఘా న్యూస్):** డ్రగ్స్ వలన కలిగే అనర్థాల గురించి అడ్డగూడూరు మండల సబ్ ఇన్స్పెక్టర్ డి. నాగరాజు ఆదేశాల మేరకు పోలీసు వారు వెల్దేవి గ్రామంలో యువతకు మహిళలకు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ మిడిదొడ్డి శ్రీనివాస్ ,సంతోష్ రెడ్డి లు మాట్లాడుతూ గంజాయి, గుట్కా ఇతర మారక ద్రవ్యాల వినియోగం వలన ఆరోగ్యానికి కలిగే నష్టాల గురించి తెలిపి భవిష్యత్తులో వారి జీవితాలు ఏ విధంగా పాడవుతాయో అవగాహన కల్పించడం జరిగింది. మారకద్రవ్యాలు సేవిస్తూ పట్టుబడితే చట్టరీత్య విధించే శిక్షల గురించి తెలియజేశారు. కాగా మారకద్రవ్యాల పట్ల విద్యార్థులు యువత ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు, బంధువులు వారి ప్రవర్తన గమనిస్తూ ఉండాలని, డ్రగ్స్ వినియోగానికి సంబంధించి ఎటువంటి సమాచారం తెలిసినా పోలీసుల దృష్టికి తీసుకు రావాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. అనంతరం వారు గ్రామంలోని భూ పంచాయతీల గురించి మాట్లాడుతూ ఏదైనా భూ పంచాయతీలు గెట్టు పంచాయతీలు సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఎలాంటి తగాదాలకు వెళ్లకుండా శాంతియుతంగా మాట్లాడుకొని సమస్యలు లేకుండా చూసుకోవాలని

## నిరంజన్ రెడ్డి అహంకారపు మాటలు తగ్గించుకో

- బెదిరిస్తే బెదురు కోవడానికి నీ పార్టీ కార్యకర్తను కాదు
- తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్



**పెబ్బేరు, జూలై31 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నీవు బెదిరిస్తే బెదురుకోవడానికి నేను మీ పార్టీ కార్యకర్తను కాదు తెలుగుదేశం పార్టీ కార్యకర్తను నీ అహంకార ధోరణికి ప్రజలు ఓట్ల రూపకంలో బుద్ధి చెప్పినా కూడా నీ తీరు మారలేదని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్ ఒక ప్రకటనలో విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నీవు బెదిరిస్తే నేను బేదిరే రకం కాదని క్రమశిక్షణతో నీతినిజాయితితో కూడుకున్న నికార్సైన తెలుగుదేశం పార్టీ నాయకుడినని అన్నారు.బుదవారం పెబ్బేరు పట్టణలో జరిగిన ఒక ప్రైవేట్ షాప్ పూజ కార్యక్రమానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా రావడం జరిగినదని, ఆ కార్యక్రమానికి షాపు యజమాని ఆహ్వానం మేరకు నేను కూడ పోవడం జరిగిందని,కార్యక్రమం తదనంతరం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నన్ను దగ్గరికి పిల్చుకొని కార్యకర్తల మధ్యలో ఉండి నీవు రాజకీయాలు ఎక్కువ చేస్తున్నావు. సోషల్ మీడియాలో రాజకీయ విమర్శలు ఎక్కువ చేస్తున్నావని జాగ్రత్తగా ఉండమని బెదిరించడం జరిగిందని రామన్ గౌడ్ అన్నారు.దానికి ధీటుగా నేను కూడా మాట్లాడటం జరిగిందని, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల మధ్యలో మాట్లాడితే రామన్ గౌడ్ బయపడుతాడు అనుకున్నవా బెదిరిస్తే బెదిరేవాడు కాదని నేను రాజకీయాల్లో విలువలతో కూడుకున్న రాజకీయాలు చేస్తానని నీవు బెదిరిస్తే బయపడటానికి నీ పార్టీ కార్యకర్తను అనుకున్నావా అని దీటుగా సమాధానం చెప్పినట్టు ఆయన తెలిపారు. అప్పట్లో అధికార మదంతో ప్రజలను ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెడితే ఓట్ల రూపకంతో ప్రజలు బుద్ధి చెప్పినా కూడా మీ అహంకారం ఇంకా తగ్గలేదని, వనపర్తి జిల్లాలో నీవు చేసిన అరాచకాలకు ఎన్నికల ఫలితాల నాడు ప్రజలు ఆవేశంతో నీపై దాడి చేసిన సంఘటన అప్పుడే మర్చిపోయావా అని విమర్శించారు.నన్ను వ్యక్తిగతంగా చూస్తాను అన్నావు నీ వ్యకిగత విషయాలు కూడా నాకు తెలిసిందే,నేను కూడా సిద్ధమే మంత్రి నిరంజన్ రెడ్డి మన ఇద్దరిలో ఎవరి రాజకీయ జీవితం ఏమిటో పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో చర్చకు సిద్ధమా సమయం తేదీ నీవే చెప్పాలని దానికి నేను ఎప్పుడైనా సిద్ధమే అని రామన్ గౌడ్ అన్నారు.



నిజాంపేట్‌లో నలభై రోజుల ఉపవాస ప్రార్థన ఆశీర్వాద కూడిక సభలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాక్స్ చైర్మన్ అంజిరెడ్డి నిజాంపేట్ మాజీ ఎంపిటిసి సబితా రెడ్డి మాజీ ఉపసర్పంచ్ ఇస్మాయిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చరణ్ సంగమేశ్వర్ గుండె రావ్ పాటిల్ దుర్గయ్య దేవయ్య యేసు తంత్రి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.
– నిజాంపేట్, జూలై 31 (నిఘా న్యూస్):

## అంగన్వాడీ టీచర్ పై పెట్రోల్ దాడి

### అంగన్వాడి టీచర్ అరుణ కుమారికి తీవ్ర గాయాలు

### హత్య ప్రయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు



**మధిర, జూలై 31(నిఘా న్యూస్):** ఖమ్మం జిల్లా మధిర మండల పరిధి దెందుకూరు గ్రామంలో దారుణం జరిగింది.మహిళపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు బాధితురాలని వివరాలడిగి తెలుసుకున్నారు.బాధితురాలు కథనం మేరకు దెందుకూరు గ్రామానికి చెందిన గుర్రం అరుణ్ కుమారి అదే గ్రామంలో అంగన్వాడి టీచర్ గా పని చేస్తుంది. బుధవారం అంగనవాడి కేంద్రానికి తన భర్త గుర్రం వెంకట్రావుతో బైక్ మీద వెళ్ళింది.తన భర్త అంగన్వాడి స్కూల్ వద్ద అరుణ కుమారుని దింపి పొలానికి వెళ్ళిపోయాడు. గుర్రం వెంకట్రావు మీద కుటుంబ ఆస్తి వ్యవహారాల్లో కక్ష పెంచుకున్న తన తమ్ముడు గుర్రం రాంబాబు కుమారుడు సాయికుమార్,వెంకట్రావు అంగన్వాడి స్కూల్ వద్దకు వెళ్లాడని విషయం తెలుసుకొని వెంకట్రావుని చంపాలనే ఉద్దేశంతో తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ ప్యాకెట్లతో అంగన్వాడి స్కూల్ వద్దకు వెళ్లి చూశాడు,అక్కడ వెంకటరావు కనిపించక పోవడంతో అక్కడే ఉన్న అరుణ కుమారిని భర్త ఎక్కడికి వెళ్లాడని అరుణ కుమారితో గొడవకు దిగాడు.సాయికుమార్ కేకలు వేస్తూ తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ ప్యాకెట్లని అరుణ కుమారి మీద విసిరి నిప్పు అంటించాడు.అరుణ్ కుమారి కేకలు వేస్తూ పక్కన ఇంటికి వెళ్ళింది. వెంటనే స్థానికులు ఆమె ఒంటికి అంటుకున్న మంటల్ని దుప్పటి కప్పి ఆర్పి వేశారు.తీవ్ర గాయాలైన అరుణ కుమారిని మధిర ప్రభుత్వాసుపత్రికి ఇక్కడ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అరుణ కుమారిని ఖమ్మం తరలించారు.ఈ ఘటనపై హత్య ప్రయత్నం కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## శ్రీకాళహస్తి అభివృద్ధి పై ఎమ్మెల్యే సమీక్ష

### ఆర్టీసీ బస్సు స్టాండ్ నుండి దేవాలయానికి ఉచిత బస్సు

### ఆన్ లైన్ లో పూజల టిక్కెట్ల విక్రయం



**శ్రీకాళహస్తి, జూలై31 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి దేవస్థానంనందు ఆలయ ఈవో, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి దేవస్థానం ప్రతిష్ట పెంపొందించే విధంగా ఆలయ అభివృద్ధి చేసి ప్రక్షాళన చేసి చూపిస్తామని తెలియజేశారు, శ్రీ కాళహస్తి దేవస్థానం దర్శనార్థం సుధీర తీరాల నుంచి శ్రీకాళహస్తికి వచ్చే భక్తులకు ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఉచిత బస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు ఆర్టీసీ బస్టాండ్ నుండి భక్తులకు ఎవరైనా ఇబ్బందులు పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. శ్రీకాళహస్తి దేవస్థానానికి వచ్చే భక్తులు డిజిటల్ మనీతో టికెట్లు కొనే విధంగా కార్యాచరణ చేపడుతున్నామన్నారు రేణిగుంట విమానాశ్రమం నందు శ్రీ కాళహస్తి దేవస్థాన సంబంధించిన ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తామని దేవస్థానానికి వచ్చే భక్తులు, ఎయిర్ పోర్ట్ నుండే ఆన్లైన్లో టికెట్లు బుక్ చేసుకుని నేరుగా దేవస్థానానికి వచ్చి రాహు కేతువు నిర్వహించుకునే విధంగా కార్యాచరణ చేపడుతున్నామని తెలియజేశారు. రాహు కేతు పూజలు రోజుకి 50 వేలకు పెరిగే విధంగా కార్యాచరణ చేపడుతున్నామని, డోనర్స్ తో పాటు సెలబ్రేటిలను తీసుకుని వచ్చి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని, తద్వారా శ్రీకాళహస్తి దేవస్థానం చరిత్ర బ్రహ్మం మహాశివరాత్రి ఎంత అద్భుతంగా నిర్వహిస్తున్నామో దశ దిశల వ్యాప్తి చెందే విధంగా కార్యాచరణ చేపడుతున్నామన్నారు. శ్రీకాళహస్తి దేవస్థానం పరిసర ప్రాంతాలలో అన్ని రాష్ట్రాలకు సంబంధించిన భవనాలను నిర్మిస్తున్నామని ,తద్వారా ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులకు ఇక్కడ మెరుగైన సౌకర్యాలు కలిగించే విధంగా ఏర్పాట్లు నిర్వహిస్తున్నామన్నారు, శ్రీకాళహస్తి దేవస్థానానికి విద్యుత్ బిల్ అధికంగా వస్తుందని, సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసి శ్రీకాళహస్తి దేవస్థానం కావలసిన విద్యుత్ సోలార్ ప్లాంట్ ద్వారా అందించే విధంగా కార్యాచరణ చేపడుతున్నామని, అదేవిధంగా శ్రీకాళహస్తి దేవస్థానం నందు సెంట్రల్ ఏసి ఏర్పాటు చేసి చల్లటి వాతావరణం లో భక్తులు స్వామివారిని దర్శించే విధంగా కార్యాచరణ చేపడుతున్నామన్నారు. అత్యంత పురాతనమైన గుడిమల్లం ఆలయం అభివృద్ధి చేసే విధంగా కార్యాచరణ చేపడుతున్నామన్నారు.మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు భారతదేశ వ్యాప్తంగా తెలియజేసే విధంగా అన్ని రాష్ట్రాలకు సంబంధించిన పత్రికలు మీడియాల ద్వారా ఈ పర్యాయం ప్రచారం నిర్వహించి, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు దేశవ్యాప్తంగా తెలియజేసే విధంగా నిర్వహిస్తా మన్నారు. పూణేకి చెందిన భక్తులు శ్రీకాళహస్తి ఆలయ పైభాగం పురాతన పద్ధతులతో మరమ్మత్తులు చేయించడం అభినందించదగ్గ విషయం అంటూ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బయో టాయిలెట్ల వినియోగాన్ని పెంచాలి



**విశాఖపట్నం, జూలై 31 (నిఘా న్యూస్):** బయో టాయిలెట్ల వినియోగాన్ని అధికంగా పెంచాలని వాటిని ఆవశ్యకతను తెలుపుతూ అందరిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. కార్మికులు స్వయంగా క్లీన్ చేసే పద్ధతి కాకుండా ఆధునిక పద్ధతులను అనుసరించాలని యంత్రాలను వినియోగించి పనులు చేపట్టాలని సూచించారు.స్థానిక కలెక్టరేట్లో సఫాయి కర్మచారి వ్యవస్థపై సమీక్షించే నిమిత్తం వివిధ విభాగాల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

## గ్రామాలపై పోలీసుల నజర్

- అసాంఘిక కార్యకలాపాలపై నిఘా
- షాద్ నగర్ సిఐ పి. విజయ్ కుమార్
- ఏలికట్టలో గ్రామస్తులు,స్థానిక అధికారులు,సిబ్బందితో సమీక్ష



**షాద్‌నగర్, జూలై 31 (నిఘా న్యూస్):** రానున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో షాద్ నగర్ పోలీసులు గ్రామాలపై ప్రత్యేక దృష్టిని సారించారు. గ్రామాలలో వివిధ వ్యవహారాలు, వ్యాపకాలపై పోలీసు నిఘా పెట్టే విధంగా రక్షకబటులు దృష్టి సారించారు. ఫరూక్ నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో షాద్ నగర్ పట్టణ సిఐ పి. విజయ కుమార్ గ్రామాన్ని సందర్శించారు. గ్రామ పెద్దలు యువత మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ సెక్రటరీతో కలిసి గ్రామానికి సంబంధించిన వివరాలను సేకరించారు. రానున్న గ్రామ పంచాయతీ తదితర స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాలకు పోలీసులు పూర్తి స్థాయిలో మెగా పెట్టినట్టు సీఐ ఈ సందర్భంగా గ్రామస్తులకు తెలిపారు. గ్రామాలలో వలస కార్మికుల నివాసం, అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి తదితర మత్తు పదార్థాల విషయాలను గ్రామస్తుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రమాదాలకు నిలయమైన ప్రాంతాలను గుర్తించారు. సీసీ కెమెరాలు ఆవశ్యకత గురించి గ్రామస్తులకు వివరించారు. నేను సైతం అంటూ స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఇళ్లకు పెట్టుకోవడం అదేవిధంగా కమ్యూనిటీ కెమెరాలు సమాజం కోసం ఏర్పాటు చేసుకోవడం వల్ల శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగదని అన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఉన్న నేపథ్యంలో ఇతర రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులు ఎందరో గుర్తుతెలియని వారు ఇక్కడ నివాసం ఏర్పరచు కుంటారని వారి నేర చరిత్ర, వారికి సంబంధించిన వివరాలు సేకరించేందుకు వీలుగా ఆధార్ కార్డులను ఇంటి యజమానులు తమ వద్ద పెట్టుకోవాలని పేర్కొన్నారు. కంపెనీలలో పనిచేసే వారి పూర్తి సమాచారం పొందే విధంగా పోలీసు శాఖ, అంతరాష్ట్ర కార్మికుల ఫోన్ నెంబర్లను, ఆధార్ కార్డులను సేకరిస్తుందని సిఐ తెలిపారు. చిన్నపిల్లలకు చాక్లెట్ల రూపంలో మత్తు పదార్థాలు అందించే వారిపై నిఘా పెట్టాలని గ్రామస్తులకు సూచించారు. శాంతిభద్రతలకు విఘాగం కల్పించే ఏ చిన్న సమాచారం ఉన్నా తమకు అందించాలని వెంటనే అసాంఘిక కార్యకలాపాలను నివారించే విధంగా చూస్తామని సీఐ తెలిపారు. గ్రామంలో బెల్టు షాపుల కట్టడి, అపరిచిత వ్యక్తుల సమాచారం, దొంగతనాల ఆస్కారం ఉన్న వ్యవహారాలపై సిఐ ఆరా తీశారు.

### శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయం

శాంతిభద్రతల పరిరక్షణ తమ ధ్యేయమని షాద్ నగర్ పట్టణ సిఐ పి. విజయకుమార్ స్పష్టం చేశారు. గ్రామాలలో అపరిచిత వ్యక్తుల సమాచారం దొంగతనాలు రోడ్డు ప్రమాదాలు మత్తు పదార్థాల విక్రయం అంతరాష్ట్ర కార్మికుల సమాచారం తదితర అంశాలపై గ్రామస్తులతో మాట్లాడినట్టు సిఐ విజయ్ కుమార్ తెలిపారు. గ్రామస్తుల సహకారంతో ఎలాంటి నేరాలు జరగకుండా అరికడదామని తెలిపారు. గ్రామంలో ప్రజలంతా సంఘటితమై పోలీసు శాఖకు ఎల్లవేళలా చేదోడు వాదోడుగా ఉండాలని పోలీసులు కూడా గ్రామస్తులకు అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ తేజస్విని, మాజీ ఎంపీటీసీల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కావలి శ్రీశైలం, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బద్దుల మల్లయ్య యాదవ్, మాజీ సర్పంచులు అరుంధతి యాదయ్య, సాయి ప్రసాద్, జర్నలిస్ట్ శ్రీశైలం, బుద్ద నరసింహా, మల్లేష్, శ్రీపతి రెడ్డి, యాదయ్య, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

## హైవే దొంగల అరెస్ట్...

## చోరీ సొత్తు స్వాధీనం

**దేవరుప్పుల, జూలై 31 (నిఘా న్యూస్):** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామ సమీపంలో శనివారం సేవాలాల్ ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ బంక్ లో 30 వేల దొంగిలించిన సొమ్మును పోలీసులు ఛేదించి పట్టుకున్నారు. జనగాం–సూర్యాపేట హైవేపై నేరానికి పాల్పడిన నిందితులు ఎడ్ల మోసెస్, ఎల్లందుల ప్రసాద్ నురాజవరం గ్రామం, చిల్పూర్ మండలం జనగాం జిల్లా చెందినవారు. ఈ కేసులో ఎస్ఐ దేవరుప్పుల, హెడ్ కానిస్టేబుల్ శ్యామ్, పీసీలు యాకూబ్, అశోక్‌లు నిందితులను పట్టుకున్నారు. అలాగే నేరానికి వినియోగించిన ఆటోను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పాలకుర్తి సీఐ జి. మహేందర్ రెడ్డి సిబ్బందిని అభినందించారు.



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com